# THE BOOK WAS DRENCHED

UNIVERSAL
LIBRARY
OU_204010
UNIVERSAL
LIBRARY

క్లైటూరు గ్రంథమండలి, తణుకు.

# రామతీర్థస్వామి

## బ్రహ్మజ్ఞానోద్బోధనలు,

మూడవ వాల్యూము

1000 ప్రతులు.

తణుకు
శారదా ముద్రాక్షరశాల
1942.

# పల్లెటూరు గ్రంథః

రా జ పో

శ్రీ శ్రీ విక్రమదేవవర్మ మహారాజులు
చింతలపాటి మూర్తిరాజుగారు,
యర్రమిల్లి నారాయణమూర్తి

ప్రధాన పోషకులు

బెజవాడ రామచంద్రారెడ్డిగారు, బుచి
దేవులపల్లి సోమయ్యగారు, ఆకిరిపల్లి.
అద్దేపల్లి సత్యనారాయణమూర్తిగారు,
జవ్వాది లక్ష్మయ్యగారు, పెనుగొండ.
గొట్టుముక్కల సుబ్బరాజుగారు, రేలం
పెన్మెత్స రాజంరాజుగారు, రేలంగి.
భూపతిరాజు సుబ్బరాజుగారు, వేండ్ర.
చాడ నారాయణమూర్తిగారు, తొండం,
చాడ మంగయ్యసోదరులు, తొండంగి.

పోషకులు.

తుమ్మలపల్లి వీరభద్రరావుగారు, పిప్పర.
డాక్టరు తేతలి సత్యనారాయణగారు గూ
కళ్ళ చిట్టిఅబ్బాయినాయుడుగారు, పూళ్ళ
తటవర్తి కృష్ణమూర్తిగారు, భీమవరం.
యర్రమిల్లి మంగయ్యపంతులుగారు, బం

# రామతీర్థస్వామి.

# బ్రహ్మజ్ఞానోద్బోధములు.

## మతముయొక్క పరమావధి

మతముయొక్క పరమావధి యెద్ది? దానిని హైందవు లెట్లు సాధింప యత్నింతురు? వారి మతప్రకారము ప్రతివా డును (పిపీలికాది బ్రహ్మపర్యంతము) భగవంతుడే! ప్రతివా డును అఖండసచ్చిదానందమే! అనాద్యనంతమే! పరమానందకంద ము! ప్రతివాడును భగవంతుడు; అతనియందే విశ్వమంతయు నుండును. అయినచో ప్రజలేల బాధపడుచుందురు? అఖండస చ్చిదానందము తమలో లేకపోవుటచేగాని, యీయమూల్యమణి తమయందున్నట్లెఱిఁగినవారుగా నుండకపోవుటచేగాని వారెవ డట్లు బాధపడుటలేదు. వారి పరమరహస్యమును గుర్తెఱుఁగ లేక పోవుటే యీయనర్థములకెల్ల కారణమగుచున్నది. సత్యమును గ్రహింపజాలకుండుట; యదార్థమైన యాత్మ

మనమనుభవింపజాలకుండుట; యిదియే మహనీష్ఠగో తత్త్వమును తెలుపుటకు మహాత్ముడొక్కరు కిరణమావధి. మన వేషమును తీసివేయుట మతప్రయోజనము. స్వకార్త్ర రాధముచే, మనస్వహస్తములతో, మనకర్మలచే మనమేము లోనున్న యమూల్యములైన సన్నిటిని మనమాగ్రహించుకొని కాంగ్రెస్సులంటి వాపోవుచున్నాము. ఎమర్సనునిపి చెప్పి నట్లు "ప్రతినాటకమున మూఢముగా బణిపాత్రుల ధరించిన భగవంతుడే!"

Checked 1969

అన్ని మతములును మనల నావరించియున్న మాయను నిర్వర్యము చేయుటకును, చీల్చివేయుటకును ప్రయత్నించినవి. ఇందులో కొన్ని మతములు లేమాయయను తెరను తొలగించు టకు గా లేనట్లు చెప్పుకొనుచున్నవి. కొన్నిటికి కొంతటి జయము చేకూరలేదు. కాని అన్ని మతములలోను నిజతత్త్వమును గ్రహించిన బ్రహ్మజ్ఞానులు లేకపోలేదు. బ్రహ్మతత్త్వజ్ఞు లేతెంచి నప్పుడే మాయ యను తెర యొంతదట్టముగానున్నను కొంత కాలము తొలగింపబడెను; అప్పుడు తెరచాటుననున్న తత్త్వము ద్యోతకమగును. మీకొక యుదాహరణమును చూపుచున్నాను. ఇదిగో యిదియొక తెల్లనిరేక పై తెలుగుగల మా జేబురుమాలును మీకింద్రజాలముగా పెట్టుచున్నాను. దీనిని మీరు తీసివేసి నన్ను చూడవచ్చును. కానియిది మరల మీకు

వచ్చుచున్నది. ఇందులో నొక మనుజుఁడు తీసివేసినను. ఈ తెర కొంచెము పలుచనగును. మరికొన్ని ముక్కలను తగ్గించినను తెరమొత్తము పలుచనగును. ఇట్లు పూర్తిగా దీనిని తప్పించిచూడ వచ్చును. కాని మరి మనకు తెలియజాలను నాశనము పొందఁగలుగుం డును. తెర సరిగా నుండి పలుచనగునంతవరకు కనిపించు దివ్యవస్తువులు కొంచెము కనుపించును చూచుచున్నాము. తెర యున్నను లేనట్లుగా పలుచనగా చేయుచుండినది. మన మొక్క నోటఁజము చూచుకొనవచ్చును. ఇట్లు క్రమముగా దీనిని తీసివేసి పుచ్చవచ్చును. తెర చాల పలుచగా నుండి చూచుట కొన్నియభ్యాసములను కలిగించవలెను. తెర యొకానొకప్పుడు అది మున్నను మనము బ్రహ్మానందము ననుభవింతుము; మనము భగవంతుని ముఖా ముఖముగా చూతుము. మనమే భగవంతుఁడ మగుదుము. అప్పుడే ప్రపంచమందేదియుకూడ మనయందు నె సచ్చిదానందమున కన్యముగా లేదు; మనమే భగవంతుని బ్రహ్మజ్ఞానము. అజ్ఞానమును తెరను (మాయను) అతిపలుచన చేసి, లేనిదానివలెనే చేసి, తదుపరి లేవియు సాధనముల వల్ల నీడిచి సాధించుట లోనే హిందూ వేదాంతము యొక్క గొప్పతనమంతయు కలదు. కర్తగా నగుచున్న మనీషియున్న జ్ఞానినిది బ్రహ్మానందమున నోలలాడించగలదు. ఆపర త్రిపుటిని మనస్సు, ధ్యాన, కీర్తనాదులతో సంయోగమున్నంతకాలమే మనము చెందినవారైన నీ యజ్ఞానమును తెరను లేకుండ చేసికొనగలుగుచున్నారు.

హిందూ వేదాంతికూడ నిట్లే బ్రహ్మానందమగ్నుఁడగుచున్నాడు. కాని యతడట్టి సమాధ్యవస్థలలో నేగాక "దట్టమైన మాయ తెరలను తొలగించు సామాన్యుల కసాధ్యమగు నిత్యకర్తృకలాప మందుగూడ దివ్యదృష్టిచే యనుభవింపగలుగుచున్నాడు.

ఈ ప్రపంచములోనున్న మతములన్నిటిని మనము మూడు తరగతులుగా విభజింపవచ్చును. ఏమతమైనను యీ తరగతులలో నొకతరగతికివచ్చి తీరవలెను. 'దాసోఽహం.' 'తస్యైవాహం' 'త్వమేవాహం' నే నాపరాత్పరునివాడనే! నే నతనివాడనే! అనునది మొదటితరగతికి చెందియున్నది. ఈ మతములో తెరచాల దట్టముగానున్నది 'తవైవాహం' నేను నీవాడనే! అనునది రెండవతరగతిలోని మతము. ఈ రెండు తరగతులకును చెందు మతములలోను, సిద్ధాంతములలోను గల భేదమును చూచితిరా! మొదటి తరగతి మతములోని భక్తుడు భగవంతుడు తనకు దూరముగానున్నట్లును, యెక్కడో యున్నట్లును, సమీపమున లేనట్లును, తనకు కాన్పించకుండ నట్లును భావించును; కనుక నే నతఁడు నేనాతనివాడనే యని యుత్తమపురుషను (ఎదుట లేనివానిని తెలుపునది) ప్రయోగించుచున్నాడు. ఇదియే మతమునకు ప్రథమావస్థ; ఇది మతాభినివేశతత్పరులగు మతశిశువులకు మాతృస్తన్యమువంటిది, మొట్టమొదట నిట్టి మాతృస్తన్యము నాస్వాదింపని యేమానవుడును మతములో నభివృద్ధిని గాంచజాలడు.

"నేనతని వాడనే!" ఆహా! దీనినైనను సంపూర్ణముగా గ్రహించిన మానవునకిది యున్మత్తప్రాయము కాదా! అపుడు ప్రాతఃకాలమున లేచి "అపరాత్పరుడా నన్ను సుప్రోత్థితుని గావించినావు;" అని తనయుద్యోగప్రారంభ సంగ్రహణమునకు గడంగుచు "అపరాత్పరుని యాజ్ఞలచేను శిరసావహించు చున్నాను. ఈవిశ్వమునంతను పాలించునది తానే! ఈవిశ్వమంతయు నతనిదే! నాగృహములు, నాధనములు, నాస్నేహితులు నాసర్వస్వమును అతనివే! అవి నాకతనివలననే ప్రసాదింపబడినవి. జగత్పతియు నతనిమహిమే!" అనుచు తనప్రపంచకేళిని నిష్కామకజన్యాయముగా నిర్వహించును నీభూతలమును స్వర్గతలముగా మార్చివేయుటలేదా! అతనికి సంపూర్ణవిశ్వాసము, భక్తి, శ్రద్ధయుండి తనసర్వస్వమును, జగత్పతియును, తానును వాంగమేశ్వరునివారమే యని హృదంతరాళమునందియు గ్రహింపగలిగి యట్లనుభవింపగలిగినచో నీభావమే యఖండయోనిర్వాచ్య సచ్చిదానందమును చేకూర్చును. దీనిగ్రహించి యనుభవింపగలిగినపుడిది యమృతఘుటికయే యగును; కాని సిద్ధాంతములలో నిది మొట్టమొదటిదిమాత్రమే యగుచున్నది.

'తవైవాహం' 'నేనతనివాడనే' యను రెండవసిద్ధాంతమును డీనితో పోల్చిచూతము! మొదటిదంతే మధురముగానున్నది. కాని యిదియంతకంటెను మధురముగానున్నది. కా

దటిది చెరకురసము; ఇది కేవలము బెల్లమే! ఈభేదము మీాకు కాన్పించుచునేయున్నది. దట్టముగానున్న తెర మరింతపలుచన చేయబడినది. 'నేననీవాడనే' అను దానిలో మనము భగవంతుని యొక్కడో యున్నవానివలె చూచుటలేదు; దగ్గరలేని వానివలె, తెరచాటున దూరముగానున్నవానివలె యుత్తమ పురుషుని పరిమోహించుటలేదు! అతడు మన కెదురుపడినాడు. అతనికి మనకు ముఖాముఖీసంభాషణజరుగుచున్నది అతడు మనకు చాలసమీాపమునకువచ్చినాడు; మనచెంతనే, అంతకంతకు సమీాపించుచు, చూపులో చూపు కలుపుచున్నాడు! ఇది మొదటి సిద్ధాంతమునకన్న గొప్పది. కాని యిందులో గొప్ప ప్రమాదకముకలదు. చాలమంది యీసిద్ధాంతమును విశ్వసించి భగవంతుని సమీాపించినట్లు భావించుచుందురు; కానివారికా యద్వైతత్పరత, యఖండమైన యాత్మవిశ్వాసము కొరవడి యుండును. పూర్ణమైన విశ్వాసముండి మొదటియవస్థలో నున్నను మధ్యనున్న తెర యెంతదట్టముగానున్నను నది త్రోసి వేయబడుచున్నది. "నేనతనివాడనే' యను భావము హృదంతరాళముసుండి పొంగిపొరలుచు ప్రతిరోమకూపమును, ప్రతి రక్తబిందువును, ప్రతినాళము నాపాదమస్తకము నీయనన్య భక్తితో, నీయసామాన్యవిశ్వాస తత్పరతలతో ప్రతిధ్వనించు నెడల మాయమాయమయి తన్ను తానే మరచిపోయి యాభగవంతునిలో, నీవిశ్వములో లీనమగును. అతడు దివ్య

డగును. భగవంతుడేయగును. కాని యొక్కొకప్పుడు 'నేను నీవాడనే' యను రెండవ సిద్ధాంతములో విశ్వాసముగల వాడాపరిపూర్ణవిశ్వాసము లేకపోవుటచే సిద్ధాంతము గొప్ప దైనను యాభగవద్దర్శనా నందాబ్ధినోలలాడ జాలడు. కాని యాతృష్ణను, ఆతిత్వరతను, అపరవశతను యీ రెండవ సిద్ధాంతముతోకూడ జేర్చుకొని యభివృద్ధి నొందవలెను.

"నేనే నీవు" అననది మూడవ సిద్ధాంతము. చూచితిరా! మనమిచ్చట యెంతసమీపమునకు వచ్చితిమి! 'నేనతనివాడనే' అన్నదానిలో భగవంతుడు దగ్గర లేడు; దూరముగా నెచ్చటనో యున్నాడు. 'నేననివాడనే' యన్నచోట ముఖాముఖిగా వచ్చితిమి; సమీపమునకు చేరుకొంటిమి. ఈమూడవస్థితిలో యిద్దరము కలసుకొనుచున్నాము. ఒకరిలోనొకరు లీనమగుచు నొకటి యగుచున్నాము. ప్రియులిద్దరును ప్రేమలో లీనమయిరి. రాధాకృష్ణు లేకమయిరి. వేదాంతము సాధింపబడినది. గ్రహింపబడినది. దీపపుపురుగు దీపమును చేరి చేరి దీపములోపడి దీపమయిపోవుచున్నది. ఉపనిషత్తు (వేదాంతము) అనగా జ్యోతులకెల్ల జ్యోతియైన యాపరంజ్యోతియొక్క (ఉప) సమీపమును చేరి చేరి (ని) భిన్నత్వము, ద్వైతము అను భేదబుద్ధిని (షత్) నాశము చేయుటకు అనన్యమైన భగవద్భక్తు డతనిలో నైక్యమయి యాప్రయత్నముగనే, యనైచ్ఛి

కముగనే "నేను అతనే" "నేను అతనే" "నేను అతనే" "నేను నీవే" "మనమిద్దరము ఒకటే" నేను భగవంతుడను" "నేను భగవంతుడను" అని నిరంతర భగవద్ధ్యానలోలుడగు చుండును. ఇదియే మతముయొక్క పరమావధి; ఇదియే పరమ భక్తి; ఇదియే వేదాంతము (అనగా జ్ఞానపరి సమాప్తి) ఇక్కడ గమ్యస్థానమును చేరుచున్నాము; ఈసిద్ధాంతములో కూడ నజ్ఞానమను తెరయున్నను లేనంతటి పలుచన చేయబడినది; కాని కొందరు శాస్త్ర విశ్వాసము, అనన్యభక్తి ఏకాగ్రతలేని వారై తెరను పూర్తిగా తొలగింపలేక పరిపూర్ణ బ్రహ్మానంద సౌఖ్యమును బడయజాలరు. ఆ దృఢవిశ్వాసమును తొలుత బుద్ధిచే గ్రహించి మెల్లమెల్లగా భావపరిపూరితులై నిత్యైకాగ్రతలోనమున ననుభవమునకు తెచ్చుకొనుచు బ్రహ్మానందము ననుభవింతురు. బ్రహ్మమే యగుదురు. వీరే జీవన్ముక్తులు ముఖ్యముగా బుద్ధిచేతనే అజ్ఞానమను తెర యంతకంతకు సంస్కరింపబడుచుండును; అది హృదయసంతాపముచే పూర్తిగా తొలగింపబడును.

ఈమూడు విధములైన యవస్థలను మనమిప్పుడు చూచియున్నాము. ఆయాస్థితులలో నున్న వారెట్లు మధ్యమధ్య నడ్డుతగులుచుండు నజ్ఞానమను తెరను తొలగించగలరో నిదర్శనపూర్వకముగా చూచెదము. ఒకకన్య తనప్రియుని యేకాం

తయు ప్రేమించనంతటి యనన్యభక్తితో ప్రేమించుచుండెను. ఆమెశరీరమంతయు ప్రేమమయ మయ్యెను. ప్రతిరక్తబిందువు, ప్రతిస్వేదకూపము, ప్రతిరక్తనాళము "ప్రియుడు" "ప్రియుడు"అని తపించుచుండెను. ఒకప్పుడామెకు గొప్పవ్యాధివచ్చుటచే ననేకమంది ఘనవైద్యులు వచ్చి చికిత్సకు సాధనముల నారయుచుండిరి. చివరకామె శరీరమునుండి కొంత రక్తమును తీసివేసినగాని వ్యాధికుదురదని నిర్ధారణ చేయబడెను. వెంటనే సూదులామె శరీరములోని కెక్కించబడెను; కాని యామె శరీరమునుండి యెక్కడ రక్తపుచుక్కైనను రాకుండెను. కాని అదేమి చిత్రమో! ఆసమయముననే యామె ప్రియుని శరీరమునుండి రక్తముప్రవహింప జొచ్చెను. ఆహా! ఎంతయద్భుతమైన యైక్యత! ఇదియొక గాధమాత్రమేయని మీరనవచ్చును. ఇదిసత్యమేకావచ్చును. గాఢానురాగబద్ధులైన వారింతటి యవస్థకు రాకపోయినను తమ జీవితములలో నిటువంటి యనుభవములు కలవారు లేకపోలేదు. ఆకన్య తన శరీరమునే మరచిపోయి తనభర్త శరీరమునే తన శరీరముగా చేసికొనెను; ప్రియుడు తన ప్రియురాలి ప్రేమలో లీనమైపోయెను; రెండుశరీరములును ఏకమై పోయెను.

భగవంతునితో పొందునిట్టి యైక్యతకే మతమనిపేరు. నాశరీరమతని శరీరము కావలెను; అతని యాత్మ నాయాత్మ కావలెను. అప్పుడు మతము సిద్ధించవలెను.

యోగవాసిష్ఠములో నొక కథ కలదు. ఒక ప్రియురాలగ్నిహోత్రములో త్రోయబడెను. కాని యగ్నిహోత్రి మామెను దహింపదాయెను; ఆమె ప్రియునుకూడ నగ్నిహోత్రమున త్రోయబడెను, కాని అతని శరీరముకూడ యథా ప్రకారముగనే యుండెను. అగ్నిహోత్రము వారిరువురను దహింపజాలక పోయెను. వారు గంగాతోయములలో త్రోయబడిరి ఆతల్లికూడ వారిని ముంచివేయజాలకపోయెను. వారిని పర్వతాగ్రములనుండి క్రిందకు త్రోసివేసిరి. కాని ఒక్క యెముకైనను విరుగలేదు. ఎంతచిత్రము! దీనికి కారణ మేమి? అప్పుడు వారు దానికి సమాధానమును చెప్పజాలకుండిరి. వారు తమ్ము తాము మరచిపోయిరి. తరువాత వారిని ప్రశ్నింపగ వారొకరి కొకరు విశ్వాత్ములుగనియు, విశ్వమేయనియు విశ్వమంతయు నొకరిలో నొకరుచూడగలిగితి మనియు చెప్పిరి. వారికి నిప్పు నిప్పుకాదు. నిప్పు ప్రియునకు ప్రియురాలివలెను ప్రియురాలికి ప్రియునివలెను కాన్పించెను. నీరు నీరు కాదు; రాళ్లు రాళ్లుకావు; శరీరము శరీరము కాదు. సర్వత్రప్రియునకు ప్రియురాలు మాత్రమే ద్యోతకమగుచుండెను. ఇక వారికపకారమును కలిగించు వారెవరు? ప్రియులు తమలో తమ కపకారము చేసికొనుటెట్లు సంభవించును?

ప్రహ్లాదచరిత్రను మన మెరుంగమే! "పానీయంబులు దాగ్రుచున్ కుడుచుచున్, భాషించుచు న్హాసలీలానిద్రాదులు సలుపుచున్........" అని సర్వత్ర విష్ణుమయముగనే చూడగలిగిన ప్రహ్లాదుని యగ్నిజ్వాలలు దహింపగలిగెనా? నీరు ముంచివేసెనా? అతనికి నిప్పు నీరు మొదలగు పంచభూతములును గూడ నెట్టి యపకారమును చేయలేదు. వాటి యదార్థతత్త్వము గ్రహింపబడెను. ఆ బాలుడు తననిజతత్త్వమునకు రాగలిగెను, అతనికి "సర్వం ఖల్విదం బ్రహ్మ" అనుభవము పేర్చెనే! హింసించుట, దూషించుట, భయపెట్టుట, అగ్నిహోత్రములు, కత్తులు, సర్పములు - మొదలగునదంతయు నానందముతప్ప మరేవియు గాజాలవయ్యెను. ఇక నతని కపకారము చేయునదేది కలదు?

హిమాలయ పర్వతారణ్యములలో నొకఋషి గంగయొడ్డున కూర్చొని తప మొనర్చుచుండెను. అవతలి యొడ్డున కొందరు మునులు 'శివోహం' 'శివోహం, 'శివోహం' అని ధ్యానము చేయుచున్న యాఋషిని చూచుచుండిరి. 'శివోహం, అనగా నేనుభగవంతుడనను అని యర్థము. ఇంతలో నెక్కడనుండియో యొకపులివచ్చెను;" అదియాఋషిపైనుఱికియతనిని నోటకరచుకొనెను. కాని యతడు యథాప్రకారముగనే 'శివోహం' 'శివోహం' అను మంత్రమును నిశ్చింతగా జపించుచుండెను. ఆపులి యతనికాళ్లను చేతులను

చీల్చివేయుచుండెను; అప్పటికి నతడక్కో యనన్యచింతతో జపించుచుండెను, ఆహా! ఏమి యాశ్చర్యము! ఈప్రపంచమున నతని కన్యమైన దేదియు లేదు; సర్వము బ్రహ్మమే! సర్వమును తానే! ఇది శూన్యవాదము కాదు; ఇదియే పరమావధి; ఇదియే పరిపూర్ణ జ్ఞానము; ఇదియే మోక్షము. ప్రియులిట్టి యనన్యప్రేమ తరంగములందోలలాడినవు డొకరిలోనొకరు లీనమగుట లేదా? తల్లి తన చిన్నబిడ్డను ముద్దిడుచు తానే అక్కడ ప్రతిబింబించుచున్నట్లానందించుట లేదా? తన రక్తమె తన మాంసమే, తన యస్థులే రెండవ తానైనట్లనుభవించుటలేదా? ఆమాతాశిశువుల ప్రయోజనము లేకమై పోయినవి; అవి 'రెండు కావు'; ఒకటే! ఆపరాత్పరుని చేబట్టుచు నాశ్లేషించుచు, బరిణయమగుచు ననన్య చింతాక్రాంతుడవై యతనిలో లీనమై, యేకమై ద్వైతమునకు తావు లేకుండ చేసికొనుము! "ఓభగవంతుడా! భవదధీనుడను! నీసంకల్పము నెరవేరుగాక!" అనుటకంటె "నాసంకల్పమే నెరవేరుచున్నది" అను పరమానందమును పొందుము!

ఒక గోపిక కృష్ణునియందతిగాఢానురాగ బద్ధయై యుండెను. ఒకనాటి సాయంకాల యామె దీపమును వెలిగించి తెచ్చెదనను వ్యాజముచెప్పి యాలీలామానుష విగ్రహమును తనవిదీర జూచుకొనుటకు బోయెను. ఆమె కృష్ణునింటికిబోయెను. ఆమె కృష్ణునింట వెలుగుచున్న ప్రమిదెకు

తనచేతిలోనున్న ప్రమిదెను జేర్చెను; వెలుగుచున్నవత్తి తన ప్రమిదలోనున్న వత్తి నంటించవలెను. కానియామె యాశిఖి పింఛమౌళిని, యామురళీ మనోహరుని, యాస్త్రీహృదయ నవనీతచోరుని రెప్పవాల్పక చూచుచుండెను. ఆమె తన్ను తాను మరచిపోయెను. చేతనున్నవత్తి వెలుగుటకుమారుగా నామె చేయియే యంటుకొనెను; కాలిపోవుచుండెను; కాని యామెకదేదియును తెలియనే తెలియదు ఆమె నేత్రకమలములు కృష్ణవిగ్రహముపై లగ్నమయ్యెను. ఆమె యెంతసేపటికిని యింటికి రాకుండుటచేనామె తల్లి యామెకొరకు వెదకికొనుచు కృష్ణునింటికి వచ్చెను. ఆమెవచ్చునరికి కుమార్తె వ్రేళ్లంటుకొనిపోవుచుండెను. ఆన్యకకుమాత్ర మాసంగతి తెలియనే తెలియదు! అదిచూచి తల్లి గుండెలు బాదుకొనుచు, రోదన చేయుచు బిగ్గరగా నేడ్వసాగెను. అప్పుడా పిల్లకు తెలివి వచ్చెను. ఇట్టి గాఢానురాగములోనే, యిట్టి దివ్యప్రేమలోనే ప్రియులిద్దరు నొండొరులలో లీనమగుదురు. "వాడే నేను" "నీవే నేను" ఇదియే మూడవయవస్థ; దీనితరువాత యవస్థలో నేశబ్దజాలముకుకూడ తావులేదు. అంతామౌనమే! ఈకథలన్నియు మతాభివృద్ధియొక్క మూడవయవస్థను తెలియజేయును. "నేను నీవాడను" "నేను నీవాడను" అను రెండవయవస్థకుకూడకొన్ని యుదాహరణములనుచూపెదను.

ఇద్దరువిద్యార్థు లొకగురువును చేరి తమకు మతాభినివేశము కలిగింపవలెనని వేడుకొనిరి. వారిని మొదట పరీక్షించిన గాని మతబోధ చేయజాలనని యాగురువు వారిరువురకును చెరియొక పావురమునిచ్చి మీరుపోయి యితరులెవరును చూడకుండ వీటిని చంపితెండని యాజ్ఞాపించెను. ఒక విద్యార్థి వెంటనే యొకరాజవీధిలోనికి పోయి, జనము కిటకిటలాడుచు పోవుచుండ నొకప్రక్కకు పోయి నెత్తిపై నొకబట్ట కప్పుకొని, పావురమును తీసి మెడనులిమి చంపివేసి గురువుగారి వద్దకుపరుగెత్తి "స్వామీ' స్వామీ! యిదుగో! మీయాజ్ఞను నెరవేర్చినాడను" అని చెప్పెను. "నిన్నెవరును చూడకుండగనే నీవాపనిని చేసితివా?" అని యతడడుగ నావిద్యార్థి "అవును" "అట్లే చేసితిని" అనెను. "సరే! నీసహాధ్యాయుడేమిచేసెనో చూడవలెను" అని గురువుచెప్పెను.

రెండవవిద్యార్థి యొకసాంద్రతరనిర్జనారణ్యమధ్యమునకుపోయి యిటునటుచూచి ప్రపంచమంతయు నిశ్శబ్దముగానుండుటనుగాంచి చీమకాలికుట్టైనను వీలుగానిచోట నాపావురమును చంపవలెనని పైకెత్తెను. అతడు దానిమెడను నులుముటకు యత్నించెను! కాని యాపావురముయొక్క నేత్రకమలములనుండి యెవరోతొంగిచూచుచుండుట నతడు గాంచి దానిని చంపుటకుభయభ్రాంతుడయ్యెను. గురువుగారుకోరిన

పరతు చాలకష్టమైనదనియు, నసాధ్యమనియు నతనికప్పుడు తట్టెను! అతని కాపావురముకండ్లలోఁగూడ సాక్షియున్నట్లు చూచువాఁడున్నట్లు గోచరమయ్యెను. "అయ్యో! నేనొంటరి గాలేనే! నేనిచ్చటనున్నను నన్నెవరును చూడజాలని స్థలమున లేనే? నన్నిచ్చటఁగూడ చూచుచున్నవాఁడు కలడు! నేనేమిచేతును? ఎచ్చటకుఁబోదును?" అతడిట్లనుకొని పోయిపోయి మరియొక కీకారణ్యమును జేరుకొనెను. అక్కడఁగూడ నతఁడాపావురమును జంపయత్నింపఁగా నా నేత్రద్వయ మతనిని చూచుచుండెను. ఆపావురములో నే సాక్షియుండెను. అతడెన్నిసారులు ప్రయత్నించినను లాభము లేకపోయెను. ఎందుబోయినను నిష్ఫలమయ్యెను. గురువుగారి షరతును చెల్లించుట సాధ్యముకాకపోయెను. విఫలమనోరథుఁడై, హృదయసంతాపభరమున క్రుంగి యతడు గురువును జేరి పావురమును వానికిసమర్పించుచు స్వామీ! స్వామీ! నేను మీషరతును చెల్లింపజాలను! నాకు బ్రహ్మజ్ఞానమును ప్రసాదింప వేడుకొనుచున్నాను. ఈపరీక్ష నాకు దుస్సాధ్యము. నేను దీనికి తాళజాలను. నాయెడ దయామయుడవై యీదివ్యజ్ఞానమును ప్రసాదింప వేడుకొనుచున్నాను. నేనుదీనికొరకు పరితపించుచున్నాను" అని చెప్పెను. అప్పుడాగురువు వానినెత్తికొని లాలించి, విచారము నుపశమింపజేసి యిట్లు హితబోధచేసెను. "కుమారా! నీవాపక్షి కన్నులలోనున్న సాక్షిని చూడగలిగినట్లే నీవెచ్చటనున్నను మోహా

వేళముచే నీవేయకృత్యమును చేయనున్నను ఆపరాత్పరుని, ఆదివ్యసాక్షిని జ్ఞాపకమునకు తెచ్చికొనుము: అతడు లేనిస్థలమే లేదు. నీవాసించు స్త్రీలోనున్న దివ్యసాక్షిని గుర్తించుము. ఆమె కళ్లలోనుండికూడ గురువు నిన్ను చూచుచుండుటను గ్రహింపుము. ఆపరాత్పరుడు, నీగురుశ్రేష్ఠుడు, నిన్నెప్పుడును చూచుచున్నాడు; నీవెప్పుడు నాతనిసముఖముననున్నట్లే ప్రవర్తింపవలెను; అతడు నీకు ముఖాముఖిగనే యున్నాడు. నీవెప్పుడు నతనిదృష్టిలోనే యున్నావు."

నేపిల్సుపట్టణములో బ్రహ్మాండమైన చిత్రప్రదర్శనశాల కలదు; ఆసౌధాగ్రమున నొక సుందరమైన దివ్యవదనాంభోజ మమర్పబడెను; ఆప్రదర్శనశాలలో మనమెచ్చట నున్నను, పైకెక్కినను, యేమూలకుపోయి చూచుచున్నను మనల నాపవిత్రదివ్యనేత్రములు చూచుచునేయుండును. ఈ రెండవ యాధ్యాత్మికావస్థలోనున్నవారు తమకు తాము ద్రోహులు కాకుండ నుండుచో నాదయామయుని దృష్టిలో నుందురు; వారు పర్వతగుహలలో డాగినను, అంతఃపురములోనున్నను మరే నిర్జనారణ్యసీమలలో నున్నను వానిచే చూడబడుచు నభివృద్ధిగాంచుచుందురు.

"నేనతనివాడను" "నేనతనివాడను" అనునది మొట్టమొదటి యాధ్యాత్మిక స్థితియని చెప్పుచున్నాము. ఇది చాల

ప్రాథమికస్థితిగా కాన్పించును. కాని యీ యాధ్యాత్మికాభి
వృద్ధికూడ చులకనగా నలవడునది కాదు. దీనిని గ్రహించి
పరిపూర్ణ భక్తి, విశ్వాసము నుంచి, యేకాగ్రతతో నీవిశ్వా
సము నాచరణకు తెచ్చుచు ప్రతిక్షణము, శరీర మం
తయు నాపాదమస్తకము నీభావములోనే ప్రతిధ్వనించు
నెడల నీప్రపంచములోనే యట్టివాడు జీవన్ముక్తు డగుచు
న్నాడు; బ్రహ్మమగుచున్నాడు.

ఒక మహాత్ముడు తన చిన్నతనములో ధన, ధాన్యములను
ఆహారమును బీదలకు పంచిపెట్టుటకు నియోగింపబడెను.
అతనివద్దకు నేక బిచ్చగాండ్రు వచ్చుచుండిరి. అతడు వారం
దరకును పదమూడు తవ్వలచొప్పున పిండి కొలిచి యివ్వ
వలెను. ఆతడు 'ఒకటి, రెండు, మూడు నాలుగు' అని బిగ్గ
రగా లెక్కపెట్టుచు వారికిచ్చుచుండెను. ఇట్లు పండ్రెండునకు
లెక్కించియిచ్చెను. పదమూడవది యివ్వవలసి వచ్చెను
'పదమూడు'కు హిందూస్తానీ భాష "తేరా". "తేరా"కు మరి
యొక అర్థముకూడ కలదు. పదమూడు ఒకయర్థము;
రెండవది "నేనునీవాడను" "నేను నీవాడను." నేనా పరా
త్పరుని వాడను; నేనతని యంశము ఆతనివాడను." అతడు
పండ్రెండు లెక్కించి యీ పదమూడవదానిని కొలిచి "తేరా"
"తేరా" అని యనుచుండ నాధ్యాత్మికతరంగము లుప్పొంగి
తన శరీరమునే యా పరాత్పరుని కర్పించెను. అతడు తన్ను

తాను మరచిపోయెను; అతడీ ప్రపంచమునే విస్మరించెను. అతడు తన నిజ తత్త్వమును గ్రహించెను. ఇట్టి తన్మయత్వములో నతడు 'తేరా' 'తేరా' 'తేరా' 'తేరా' యని లెక్కించుచు బ్రహ్మానందపరవశుడై పడిపోవువరకు నటించుచునే యుండెను. చూచితిరా! ప్రాథమికావస్థలో నున్నవారుకూడ నిజతత్త్వమును గ్రహించుచో నెట్టియుత్కృష్టస్థితికైనను పోగలరు. విశ్వాసము, భక్తి, శ్రద్ధ యివియే చాలప్రాముఖ్యములు. ఆపరాత్పరుని వంచన చేయుటకు చూడరాదు. ఈశ్వరార్పణమైన దానిని మరల స్వాపరత్వముచే స్వీకరింపరాదు మాటలకును, చేతలకును నేమముండరాదు. ఒకసారి "నేను నీవాడను." అని దేవాలయములో కాని మరెచ్చటను కాని మనముచ్చరింతిమేని మనమా నైక్యము ననుభవింపవలెను; ఆభావము పూర్తిగా హృదయములో పల్లవించి ఫలపుష్ప సమన్వితము కావలెను. ఇదియే మతము.

ఈప్రపంచములోని మతములన్నియు "తస్యైవాహం" "తవైవాహం" "త్వమేవాహం" అను మూడుతరగతుల క్రిందకు చేరునని యిదివరకే తెలిసికొంటిమి. సిద్ధాంతములలో నివి మొదటిదానికన్న రెండవది, రెండవదానికన్న మూడవది మిన్నయగుచున్నవి. కాని యీ మూడు సిద్ధాంతముల లోనుకూడ మనము యదార్థమైన యాధ్యాత్మికతత్త్వము ననుభవింపవచ్చును.

భారతీయుల విశ్వాసముప్రకారము మొదటి తరగతి లోనుండి యథార్థమైన యాధ్యాత్మికానుభవము కలవారీ జన్మలోనో లేక మరియొక జన్మలోనో తరువాతి మెట్టుకు వత్తురు! మరల యీ రెండవ మెట్టులో యథార్థమైన యాధ్యాత్మికానుభవమున్నవారు ఈజన్మమునందో లేక మరియొక జన్మలోనో మూడవమెట్టునకు మెల్లమెల్లగా జేరుకొందురు. "నేనే నీవు. నీవే నేను" "నేనే బ్రహ్మము. బ్రహ్మమే నేను" ఈస్థితికి వచ్చుటతోడనే ముక్తజన్ముడగును. అతనికిక మోక్షమే! మోక్షమే! మోక్షమే! మానవుడప్పుడు భగవంతుడే! ఇదియే యాతని పరమావధి! ఓం! ఓం! ఓం.

## సత్యపథము

సత్యపథమనగా సత్యమునకు మార్గము; సత్యమునకు మార్గము అని భావము; కాని యీయుక్తికర్థమే లేదు; ఇట్టి నామకరణమిచ్చుటే పొరపాటు. సత్యము దూరము అనునవి నిరుపపదములు; సత్యము దూరములో లేనప్పుడు దానికి మార్గమనుటలో నర్థమేమున్నది? సత్యము నీలోనే యున్నది. నీయాత్మలోనే యున్నది. నీవు సత్యములోనే యున్నావు; నీవే సత్యము! సత్యమునకు మార్గమని ప్రయోగించు టెంత వెర్రితనము! నీవు నీబ్రహ్మత్వమును, నీదివ్యత్వమును గ్రహించుట యనునదొక పనికాదు; ఇందు నూతనముగా సాధింపవలసిన

లేదియును లేదు. నూతనముగా సృష్టింపవలసిన దేదియును లేదు! అదియిదియని సాధింపఁబడినది! "తత్త్వమసి" నీవిదివరకే బ్రహ్మవు. కాని నీయంతటను నీవల్లుకొనివచ్చిన కామపాశములను మాత్రము నీవిప్పుడు త్రెంచి చుకొనవలసి యున్నది. ఇట్లు నీవు తెచ్చిపెట్టుకొనినవాటిని త్రెంచి పారవేయుట తప్ప నీవు క్రొత్తగా కృషిచేసి సంపాదించుకొనవలసిన దేదియును లేదు! స్వయంకృతములను మరచిపోయావు! కాని మన పాశములను మనము త్రెంచుకొనుట చాలమందికి అసాధ్యముగనే యుండును. మన రాగద్వేషములు, కామక్రోధములు, మదమాత్సర్యములు మొదలగునవే మనకు తగిలియున్న సంకెలలు; మనమేర్పరచుకొన్న బంధనములు; ఉరిత్రాళ్లు. ఇవి మిమ్ము పరమాత్మదుని చూడలేకుండా చేయుచున్నవి. ఈబంధికాననుండి మీరు బయటపడవలెను. మీరొకేసారి ముగ్గురుప్రభువుల నెట్లు కొలువగలరు? భాగ్యదేవతను భగవంతుని నొకేసారియారాధించుటశక్యముకాదు. ఒకవంక కామక్రోధములకు బానిసలగుచు నొకవంక విశ్వమంతటకును ప్రభువులగుట ఎట్లు సాధ్యము కాగలదు? సత్యమును తెలిసికొనుటయనగా నీవిశ్వమునకంతకును ప్రభువగుటయే! కామాదులను కలిగియుండుటయా సబాధములను, దాస్యమును. ఐహికశృంఖలములను, విషయపాశములను శిరసావహించుట కాదా? ప్రతివానికి సత్యమును గ్రహించవలెననియే యుండును; ప్రతివాడును బుద్ధుడు కావ

లెనని కోరుచు; కాని దానికి పడవలసిన శ్రమను, చెల్లించవలసిన మూల్యమును చెల్లించుట కొరకును సిద్ధపడడు. భారతదేశములో నొక గొప్పవస్తాదుండెను. అతడొక క్షురకునివద్దకు బోయి తన చేతిపై భీకరమైన సింహవిగ్రహమును పచ్చబొట్లతో చిత్రింపుమని యాజ్ఞాపించెను. ఆ వస్తాదు సింహలగ్నమందు బుట్టెనట! సింహలగ్నమందు పుట్టుటచే నవక్రపరాక్రమశాలి యగునని జ్యోతిషకులనిరట! పుట్టుకలోనే సింహమైనట్లైను. కనుక సింహచిహ్నమును చేతిపైన నుంచుకొనవలెనని యతడు కోరెను. మంగలి సూదెతీసుకొని పొడువనారంభించెను. సూదెతగులుటతోడనే యాతడు గోలపెట్టనారంభించెను. "వద్దు! వద్దు! ఆగుము! ఆగుము! నీవేమి చేయబోవుచున్నావు?" అని యాపురుషసింహము మంగలినడిగెను. "నేను సింహముయొక్క తోక చిత్రించుచున్నాను." అని యాతడు చెప్పెను. "ఓరి! వెఱ్ఱివాడా! నవనాగరికపు రోజులలో తమ గుఱ్ఱములు, కుక్కలు మొదలగువానితోకలను కోసివేయుచుండుటను నీవెఱుగవా? తోకలేని సింహమే చాలా భయంకరముగాను గంభీరముగానుయుండును. కనుక తోకయక్కరలేకుండ సింహమును చిత్రించుము." అని యావస్తాదు చెప్పెను. మంగలియట్లే చేసెదనని చెప్పి మరల పొడుచుచుండెను. అతడా బాధసహింపలేక "ఆగు! ఆగు! ఏమి చేయుచున్నావు?" అని మరలనడుగగా "సింహముయొక్క చెవులను చిత్రించు

చున్నాను." అని మంగలి బదులుచెప్పెను. "ఓరీమూర్ఖశిరో మణీ! నవనాగరికులు కుక్కల చెవులన్నుకోసి వేయుటనీవుచూడ లేదా? కుక్కలకు పొడుగుచెవు లుండనీయరు. చెవులు లేని సింహామే మంచిజవసత్త్వములను కలిగియుండును. కావున చెవులక్కర లేదు." 'సరే' యని మంగలి నాలు పొడుచుచుండెను. ఈసారికూడ నతడు మండిపడి "నీవేమి చేయుచున్నావు?" అని గద్దించెను "నేను సింహాముయొక్క నడుమును చిత్రించుచున్నాను." అని యతడు బదులుచెప్పెను. "ఎంతమూర్ఖుడవురా! నీవు మునకవుల వర్ణనలు వినలేదా? సింహామధ్యము చాలచిన్నదిగానుండును; కనబడియుండును. అనుసంగతి నీకు తెలియదురా? అదికూడ నవసరము లేదు!" అని యుతడనెను. చివరకా మంగలికి ప్రాణములు విసిగి రంగులను నూజెను పారవేసి లేచిపోయెను.

చూచితిరా? సింహరాశికి చెందినాననియు, వస్తాదు ననియు సింహమునేయనియు డంబములుకొట్టుచున్న ఈతడు తనచేతిమీద సింహవిగ్రహమును పొడిపించుకొన నుత్సాహించును గాని సూది తగులుటతోడనే బాధను సహింపలేక గంతులు వేయును. ఈప్రపంచములో సాధారణముగా భగవంతుని చూడగోరువారిలో, వేదాంతమును గ్రహింప ప్రయత్నించువారిలో, విశ్వమునంతను సాధింపబూనువారిలో

చాలమందిట్టివారేయుందురు. ఇట్టివారి ధర్మదేవతయను సింహాసనము తమపై చిత్రింపవలసిన సమయము వచ్చినప్పుడు బాధను తాళజాలక పారిపోవుచుందురు. వారి బాధనమాత్ర మొల్లరు "నాకా వస్తువు కావలెను. మూల్యము మాత్రము నేను చెల్లింపను!" ఇదియే వీరితత్త్వము.

నీవు సత్యము నారయఁగోరుదువేని, బ్రహ్మజ్ఞానమును బడయఁగోరుదువేని నీలోనున్న రాగద్వేషములు, కామక్రోధములు, సమస్తవాంఛలు మొదలగువాటినన్నిటిని నీనుండి పూర్తిగా పెరికివేయవలెను. పశుప్రాయమైన, అమానుషమైన, రాగాదులను పారద్రోలి నీవు పవిత్రుఁడవు కావలెను. పవిత్రత! పవిత్రత! ఇదియే నీ మూలమంత్రము. ఏమియు చేయకుండ, తగిన మూల్యమును చెల్లింపకుండ నీవెట్లు పరాత్పరుని చేరగలవు? నీజన్మహక్కు నెట్లు తిరుగ సంపాదించుకొనగలవు? ఎవరి హృదయాబ్జము లతిపవిత్రములో వారే భగవంతుని చూడగలరు! వారే ధన్యాత్ములు! పవిత్రత లేక హృదయనైర్మల్యము అనగా నేమి? విషయసౌఖ్యములను విడిచిపెట్టుట మాత్రమే పవిత్రత కానేరదు. అదియంతకంటెను చాలా భిన్నమైనది. ధన, కనక వస్తువాహనముల యెడలగాని పుత్రమిత్ర కళత్రాదుల యెడలగాని, అశ్వాదిమృగాదుల యెడలగాని మరేవస్తువుపట్లగాని మన

కుంటు యనురాగమే పరిపూర్ణ సత్యముగ గ్రహించుట కద్భుతగుణముండునని మీరెప్పటికైనను కనుగొనగలరు. అదికూడ వ్యభిచారమంతటి పాపమే యను సంగతిని మీరు గ్రహింపగలరు ఈ ప్రాపంచిక విషయములం దనురాగియగు టయే పవిత్రతయనువాని కర్థము. సన్న్యాసము! వైరాగ్యము! సంగరహితులే ధన్యాత్ములు! వారే భగవంతుని చూడగలరు!

అట్లాంటా యనునామె యొక సింహబలునితో పందెము వేసెను. ఆమె తనతో సమానముగా పరువెత్తువాడెవ్వడును లేడని ప్రఖ్యాతిగాంచెను. ఆమె యెంతటి బలశాలినైన నోడించి ప్రపంచప్రఖ్యాతిని బడసెను. కాని యితను తన యిష్టదేవతను ప్రార్థించి యట్లాంటాను జయించు మార్గమును తనకు తెలియజేయుమని వేడుకొనెను. ఆమె యాతని కొక చక్కని సలహాయిచ్చెను. "అట్లాంటాతో పందెము వేసి మీరు పరువెత్తవలసిన మార్గమున పోవుచునను బంగారు యిటుకలను వెదజల్లుము" అని యామె సలహాయిచ్చెను. అట్లాంటా నోడించుట కంతకంటె వేరొక మార్గమా దేవతకు తోచలేదు. అతడట్లు చేసియామెను తనతో పందెము వేయుమని సవాలుచేసెను. వారిద్దరును పరువెత్తనారంభించిరి. కాని యతడామెకంటె చాల బలహీనుడగుటచే వెనుకపడి పోయెను. ఒక్క నిమిషములో నామె యతనికంటికి కాన్పించకుండ పోయెను. ఇంతలో నామెకు త్రోవలో బంగారు

యిటుకలు కానిపింప నారంభించెను. ఆమె వాటికొరకాన పడి వాటి నేరుకొనుచు నడిగట్ట నారంభించెను. ఆమె వాటి నేరుకొనుచుండ నాపురుషుడామెను కలుసుకొని యామె కంటె ముందుగకూడ పోవుచుండెను. ఆమె యొక్క నిమిష ములో తిరుగ వానిని త్రొక్కివేయుచు ముందుకు పోవు చుండెను. ఇంతలోనామె మార్గమున కిరువైపులను మరల బంగారు యిటుకలు కానిపించుచుండెను. అమె వాటినన్ని టిని యేరుకొనుచుండెను. మరల నాతడామెను కలుసుకొను చుండెను. ఆమె మరల యాతని నోడించుచుండెను. ఇట్లుండ నామె కట్టిన బంగారు యిటుకలమూట బరువెక్కజొచ్చెను. ఈమూటమోసికొనుచు వానినోడించు దుష్కరమయ్యెను. చిట్టచివర కతడే విజయుడయ్యెను. ఆబంగారుయిటుక లన్నియు నతనివే యైపోయెను. అట్లాంటానుకూడ నతడు జయించుకొనెను. ఆమె యాతనికి సమర్పింపబడెను. సర్వము నతని హస్తగత మయ్యెను.

సత్యపథమున బోవువారిలో చాలమందిట్టినాగే యుం దురు. మనమొకసారి ధర్మమార్గమునుబట్టి పోవునపుడు త్రోవలో మనకనేక యంతరాయములు గల్పింపబడును. విషయ సౌఖ్యములు మనల నెదుర్కొనును. ప్రాపంచిక పాశములు మనలను చుట్టివేయును. నీవువాటి నేరుకొనుట కొకసారి పాల్పడుదువేని, వెనుకంజ వేతువేని యికనీకు జయము కల్ల.

నీవాలస్యము చేయుచు పందెమును పోగొట్టుకొనుచు, వెనుక బడి నీసమస్తమునుకూడ నట్లుంచునవలెనే బోగొట్టుకొనుచు హతభాగ్యుడవగుచున్నావు. నీమార్గము కంటకచ్ఛన్నమగు చున్నది ప్రాపంచిక సౌఖ్యములకును, విషయసౌఖ్యములకును చోటిచ్చుచో మీకోటమి తథ్యము! తథ్యము! మీరు ప్రపంచ సౌఖ్యములలో మునిగిననాడు ధర్మము మీ చేతుల నుండి జారిపోవును. మీకది దొరకనేరదు. రాముడు మీకు సత్యమునే యెరుకపరచుచున్నాడు. 'మాకు బ్రహ్మజ్ఞానము కావలెను! బ్రహ్మజ్ఞానము కావలెను' అని యనేకమంది రాముని వేధించుచుందురు.

ఈక్షణములోనే మీకది ప్రాప్తించగలదు. ఈసంగమును వీడుడు; దానిని పారదోలుడు. దానితోపాటు యీర్ష్యాద్వేష, మాత్సర్యాదులనుకూడ పరిత్యజించుడు. ఈర్ష్య, ద్వేషము అననేమి? అవి తలక్రిందులుగావింపబడిన సంగము తప్ప మరేమియు కావు. మనమొకరిని ద్వేషించుటకు కారణము మరియొకదానికి సంగులమగుటతప్ప మరేమియున్నది? అయితే మేము మాపుత్రులను, మాతాపితృలను, భార్యాభర్తలను విడనాడుకొనుటెట్లు? అనిమీరు ప్రశ్నింపవచ్చును. దానిని మీరే నిశ్చయించుకొనవలసి యున్నది. మీ మీ మార్గములను, సాధనలను మీరే నిర్ణయించుకొనవలెను. సత్యములేక భగవంతుడే మీతండ్రియగుగాక! సత్యమే

తల్లియునుగాక! సత్యము లేక భగవంతుడే మీభార్య, పుత్రులు, గురువు, తాత, ఇల్లు, వాకిలి, ధనధాన్యాదులు మొదలగున వన్నియును నీసర్వస్వమును యగునుగాక! ఈప్రపంచవస్తువు లన్నిటిని విడుము, ప్రతిదానిని విడుము నీబంధనములను విడుము, రాగద్వేషములను తెంచుకొని ఒక్కసత్యమునే ధ్యానము చేయుము! నిదివ్యత్వమునే ధ్యానము చేయుము' ఇట్లు చేయుటవలననే బ్రహ్మజ్ఞాన ముక్తి త్రికాలములలోనే యలవడగలదు.

మానదేశములో నొక సామెతకలదు. సత్యమును గ్రహించుటకు నీవు ప్రవహించునప్పుడు నీ కాటంకములను కల్పించువారు నీతల్లిదండ్రులైనను నతిక్రమించి ప్రహ్లాదకుమారుని వలెనే ప్రవర్తించుము. నీ సోదరుడు నీ కడ్డుగానుండునేని విభీషణునివలెనే వానిని త్యజింపుము; నీ భార్యయైనను భర్తృహరివలె విడిచి పెట్టుము. నీభర్త నీదివ్యజ్ఞానమునకడ్డువచ్చెనేని మిరానువలెనే వానిని లెక్కగొనకుము; నీగురువే నీకడ్డంకిరమైనను భీష్మునివలెనే నీవు వానినిగూడ విడనాడుము. ఏ సంగతికైనను సత్యమే నీకు పరమమిత్రము! బంధువులు, మిత్రులు; భార్యాభర్తలు మొదలగు బంధనము లన్నియు నొక్కత్రుటికాలము మాత్రమే యుండి నశించుచుండును. సత్యము నిత్యము నీతోనే యుండును నీనిజాత్మయే సత్యము! నీభార్యాబిడ్డలకంటెను, స్నేహితులకంటెను సత్య

వే నీకెల్లపుడు సమీపమున నుందును. తల్లిదండ్రులకంటె న బిడ్డలకంటెను, పెండ్లికంటెను కూడ సత్యమునే యెక్కువగా గౌరవింపుము. ధర్మరాజు భార్యాసమేతుడై భీమార్జున నకుల సహదేవులతో మహాప్రస్థానమున సమీప హిమాలయ శిఖరములను దాటిపోవుచుండెను: సత్యమున న్వేషించుచుండెను. అతడు ముందర పోవుచుండ తన జులును భార్యయు వెనుక నతని ననుసరించుచుండిరి. భీమార్జున నకులసహదేవు లొకరి తరువాత నొకరు పోవుచుండిరి. ద్రౌపది చిట్టచివర నుండెను. కొంతదూరము పోవుసరి కామె కలసట కలిగెను. ఆమె ముందుకొక్కయడుగైనను పెట్టజాలక కాళ్ళు బొబ్బలెక్కుచు రక్తము కారుచుండ రోదనచేయుచు భర్తలనుపిలుచుచుండెను. ధర్మరాజు సత్యముపై దృష్టినిలిపి తనయవధిని చేర నుత్సుకుడై పోవుచుండెను. అతడామెరోదనమును విని వెనుకకుతిరుగక తనవద్దకెల్లైన పరుగెత్తుకొని వచ్చినయెడల తానామెకు చేయూతనిచ్చి తీసుకొనిపోయెదనని చెప్పెను. కాని యామె యొక్కయడుగైనను ముందుకు వేయజాలక నిలచిపోయెను. ఆమె ముందుకుపోజాలదు. ధర్మరాజు ధర్మపథములో నొక్కయడుగైనను వెనుకకు వేయడు. చివర కామె ముందుకు పోజాలక నేలగూలెను. ధర్మరాజింత మాత్రమును చలింపక తనభార్యకొరకైనను సత్యపథమును వీడక ముందుకుపోయెను. నీపూర్వజన్మములలో నీవనేక వేల

భార్యలను కలిగియుంటివి. నీకు ముందు జన్మలున్నచో నెంత మంది భార్యలుందురో యెవరి కెరుక! వెనుక నీ కెంతమంది బంధువులుండిరి? ఇకముందు నీ కెంతమంది బంధువులుందురో యెవరి కెరుక? ఈ బంధనలకొరకు నేవు నీ సత్యమార్గమును విరమించుకొనరాదు. నీభార్యకంటె సత్యములో నెక్కువ గౌరవము కలదు. సత్యము మానవజాతి కంతకును సంబంధించి నది; అది యన్ని కాలములకును సంబంధించినది; అది సనా తనమైనది. నీ ప్రాపంచిక బంధనము లట్టివి కావు. అవి త్రుటిలో నశించునవిమాత్రమే! నీవొక్క ధర్మమును తప్పక గ్రహింప వలసి యున్నది. నీకేది మంచిదో, నీకేది యదార్థమైన మంగళమును చేకూర్చునో అదియే నీ భార్యకును, నీసహచరు లకునుకూడ మంగళప్రదమని మున్ముందుకిని గ్రహింపుము. ఇది పరమసత్యము! నీభార్యకు దూరముగానుండుట నీకు శ్రేయస్కరమగుచో నామెకును యిదియే శ్రేయస్కర మని గ్రహింపుము. ఇది యొక యమోఘమైనధర్మము. నీవెనుకనున్న దివ్యత్వమే నీభార్య వెనుకనుయున్నది. ఇట్లు యుధిష్ఠిరుని భార్య పడిపోయెను. అతడు ముందుకుపోవుచు తనసోదరులను తనవెంటనంటి రమ్మనెను. అట్లు వారు మరి కొంతదూరము పోయిరి. ఇంతలో సహదేవుడు పడిపోయెను. అతడు యుధిష్ఠిరుని పిలిచి "నేను పడిపోతిని; నేను చనిపోవ నున్నాను. నన్ను రక్షింపుము; రక్షింపుము" అని కేకలిడెను.

కాని యుధిష్ఠిరుడు వెనుకకు మరలలేదు. "ఈకొద్దిమార మెట్లో కష్టపడిరమ్ము. తరువాత నిన్ను నేనుతీసికొనిపోయెదను" అనియాతడనెను. సహదేవుడొక్కడును పైకదలలేకుండెను. ధర్మరాజు ముందుకు పోయెను; సహదేవుడు నేలగూలి చనిపోయెను. ఇంతలో మరియొక పాండవుడు పడిపోయెను. అతనుకూడ ధర్మరాజును వెనుకకు పిలిచెను. కానియుతడొక్కఅంగుళమైనను వెనుకకు మరలిరాలేదు. ఈ విధముగా నతని సోదరులందరు మార్గమధ్యమున చనిపోయిరి. ధర్మరాజు చంచలుడై తన ధర్మపథమున బోవుచు చిట్టచివరకు తన పరమావధిని చేరెను; అతడు సత్యదేవతను సమీపించెను. అపుడు ధర్మదేవతయే యతనికి ప్రత్యక్షుడాయెను. అతడు ధర్మరాజును తనశరీరముతోనే స్వర్గమునకు రమ్మని యాహ్వానించెను. కాని యతని ప్రక్కనొక కుక్కయుండెను. "ఓ సత్యదేవతా! ఓ ధర్మదేవతా! నేనీ స్వర్గమునకు రావలెనని నీవు కోరుదువేని నాతోనీకుక్కనుకూడ రానీయవలెను. నాతో నీకుక్కనుకూడ స్వర్గమునకు రానిమ్ము" అని యుధిష్ఠిరు డనెను. "ఓ యుధిష్ఠిరా! అదెట్లుసంభవము కాగలదు? నీచమైన యీకుక్కకు స్వర్గమునకువచ్చు నర్హత లేదు. అది యింకను మానవాది జన్మముల నెత్తవలసియున్నది. అది మానవజన్మనెత్తి యతిపవిత్రజీవనమును చేసినపుడే స్వర్గమునకు రాగలదు. ఈశరీరముతో స్వర్గము

నకు వచ్చుటకు నీవొక్కడవే యర్హుడవు. ఈకుక్కకట్టి యర్హత లేదు." అని యాధర్మదేవత బదులు పలికెను. అప్పు డాయుధిష్ఠిరు డిట్లు నుడివెను. "ఓ ధర్మదేవతా! నేనిచ్చటకు నీకొరకే వచ్చితిని. కాని స్వర్గము కొరకు రాలేదు. నీవునన్ను లోకోత్తరమైన స్వర్గములోనికి గొంపోవనెంచుచో నీకుక్కను కూడ నాతో రానివ్వవలసియుండును. నాభార్య నాతో రాజాలక ధర్మమార్గమున పడి చనిపోయెను. నాచిన్న సోదరుడు నన్ననుసరింపజాలక మార్గమధ్యమున యలసి చనిపోయెను; నాయొక్క సోదరులగతికూడ నట్లేయయ్యెను. వారు నన్ను విడిచివేసిరి; వారు దుర్బలులైరి; అనేక మోహములకు లోబడి వాటికి దాసులైరి. కాని యీకుక్కమాత్రము నన్నువిడువక నాతో యింతవరకును వచ్చుచునే యున్నది. అది నాబాధలను, నాకష్టములను, నాశ్రమను, నావిచారములను, నాపోరాటములను, నాతో సమముగా పంచుకొనుచు వచ్చుచున్నది. కనుక నది నాతో సమముగా నీస్వర్గమును కూడ యేలపంచుకొనరాదు? ఈకుక్కవచ్చుటకు వీలు లేనిచో నాకట్టి స్వర్గమక్కరనేలేదు. నాకట్టిదానితో ప్రయోజనములేదు." ఆధర్మదేవత యుధిష్ఠిరు నీవరము తప్ప మరేవరమునైనను కోరుకొనుమని మరల ప్రార్థించెను. యుధిష్ఠిరు డందుల కొప్పుకొనక "ఓధర్మదేవతా! నీతో నాకేపనిలేదు. నీవు సత్యదేవతవు కానేరవు. నీవు బ్రహ్మవు

కావు సరికదా నీవొక బ్రహ్మరాక్షసివికూడ కావచ్చును. నీవేసత్యమగుచో నీవేల యిట్టియక్రమమునకు, యిట్టి యన్యాయమున కొడిగట్టుదువు. నీవు నాకొక్కనికే యీస్వర్గసౌఖ్యము నొసంగి నాతో కష్టసుఖములను, పడరానిపాట్లను పడిన యీకుక్కకుకూడ నాతోసమముగా స్వర్గసౌఖ్యము నీయకుందువేని నీవెట్లు సత్యదేవతవు? ఇది నీకెంతమాత్రమును యుచితముకాదు ” అని మందలించెను. అప్పుడాసత్యదేవత తన నిజరూపమున ధర్మరాజుకు ప్రత్యక్షమయ్యెను. ఆకుక్కకూడ తన నిజస్వరూపమును దాల్చెను. విశ్వచక్రము నంతను పరిపాలించు పరమేశ్వరుడే యాశ్వానరూపమును దాల్చెను. ధర్మరాజున కీకఠినపరీక్ష యొసగబడెను. అతడందులో నుత్తీర్ణుడయ్యెను.

సావిత్రీ సత్యపథమున నిర్భయముగా పోవలెను. ధర్మమార్గమున నీతో సమానముగా నీయన్నదమ్ములు, ప్రాణమిత్రులు, భార్యాపుత్రులు లేక మరెంతటివారుగాని రాజాలక ఒకకుక్క నీతో రాగలుగునేని నీకందరికంటె నదియే సన్నిహితురాలు; అదియే ప్రియతమమైనదని గుర్తింపుము. నీధర్మాచరణకు తోడ్పడువారినే నీవు స్నేహితులనుగా గ్రహింపవలెను. కాని నీయవినీతికి మరింత చేయూత నొసంగువారిని నీవెన్నడును దరికి రానీయరాదు. అట్టి వారితో సాంగత్యమున్నచో నీకువిచారములు, కష్టములు

యమబాధలుతప్పవు. ఒకహిందూసన్యాసి కడునాకలిగొని యొకనాడువీధులలో భిక్షకొఱకు తిరుగుచు నొకగృహమునకు వచ్చెను. ఆయింటి యిల్లాలతని యాక్రోశమును విని మధురాహారములను దెచ్చి యతనికిడెను. ఆమె కడుసౌందర్యవంతురాలు. ఆయోగి తన కిడిన యన్నమును తీసికొని తన చోటుకుపోయి యాకలి దీర్చుకొనెను. అతడు మరునాడు కూడ నట్లే భిక్షకొఱకు వచ్చెను. ఆనాడుకూడ నాయువతి రుచ్యమైన భక్ష్యములను దెచ్చి యతని కిడెను. అతడెప్పటి వలె తన మధూకరమును తీసికొని యడవికి పోయెను. మూడవనాడుకూడ నతడు ముంగలరాగా నామె మధురపదార్థముల నతనికి కిచ్చుచు "నేను నీకొఱ కెంతసేపటి నుంచియో వేచియుంటిని. నిన్ను చూచుటకు నాకండ్లు కాయలు కాచినవి. నీవు నాహృదయమును హరించితివి. నీ నేత్రయుగ్మము నన్నాకర్షించినది" అని మృదుమధురస్వరమున బలికెను. ఆమాటలామె నోటనుండి వచ్చుటతోడనే యతడు మాటాడక వెంటనే వెడలిపోయెను. అతడు మరియొక చోటకు పోయి కొంతయాహారమును తెచ్చుకొని తన నిలయమునకు పోయెను. అతడా సౌందర్యవతి యిచ్చిన యన్నమును నదిలో పారవేసి మరియొకతల్లి పెట్టినయన్నమునే భుజించెను. అతడు మరునాడేమి చేసెనో మీరెరుగుదురా? అతడొక యినుపకడ్డీ తీసుకొని కొలిమిలో నెఱ్ఱగా కాల్చెను.

దానితో తన రెండుకంటి గుడ్డలను పొడుచుకొని వాటి నొక జేబురుమాలులో కట్టుకొని యతడు కర్రచేతబూని తడుముకొనుచు యథాప్రకారముగా బిక్షకొరకు వచ్చి తన్ను ప్రేమించితినని చెప్పిన యాయువతి గృహమునకేపోయెను ఆమె యాతనిరాక కత్యాతురతతో నెదురుచూచుచుండెను. ఆతడు తిన్నగా నామెవద్దకుపోయి నేలవైపు చూచునట్లు శిరస్సు క్రిందికివంచెను. ఆమె యతిసంతోషముతో మధురాహారములను తీసికొని రాగా నతడామెకా కంటి గ్రుడ్డులను రెంటినియిచ్చి “తల్లీ! తల్లీ! ఇవిగో ఈగ్రుడ్డులను నీవుతీసి కొమ్ము! ఈపాపిష్ఠి గ్రుడ్లు నిన్ను మోహపరచినవి! ఇవి నీకమిత శ్రమను కలుగ జేసినవి. కనుక నీవు వీటిని గ్రహింప నర్హురాలవు. నీవు వీటిని ప్రేమించుము; నీవద్ద నుంచుకొమ్ము; నీయిష్టమువచ్చినట్లు చేసికొమ్ము! అని నన్ను మాత్రము వెనుకకు బడద్రోయకుము; నాయభివృద్ధి కడ్డురాకుము! నన్ను సత్యపథమునుండి కూల ద్రోయకుము!” అని చెప్పెను.

చూచితిరా! మీమార్గమునకు మీకండ్లు అడ్డుతగులు చేని మీరు వాటినికూడ పరిత్యజింపవలెను. నీశరీర మంతయు నంధకారములో, నజ్ఞానములో పడి కుళ్ళుటకంటె నీభౌతిక శరీరమునకు కాంతి కొరవడినను భంగములేదు మీకిదియే మార్గము.

మీ శరీరములో నేయవయవముగాని, ధనముగాని భార్యాపుత్రులుగాని మరేదికాని మీధర్మపథమునకడ్డువచ్చి నపుడు వాటిని త్రోసివేయుము. నీభార్యాపుత్రులయెడగాని నీబంధువులయెడగాని, ధనధాన్యాదులయెడగాని నీవుకనబరచు ప్రేమలో నొకవీసమంతైనను భగవంతునికొరకు సత్యము కొరకు, బ్రహ్మజ్ఞానముకొరకు నీవు చూపగలుగువేని నీకీ నిమిషమందే సత్యము ద్యోతకము కాగలదు. నీవొకసారి సత్యమును గ్రహించి నీ త్రోవలో మొట్టమొదట తగులుచుండు బంధనములను, మోహములను, పోనాడ గలిగితివేని నీ మార్గము అతి కష్టప్రాయము కాదని నీవేగ్రహింతువు; అది దుస్తరము కాదని నీకే తెలి యును సత్యపథము సూది మొనకంటెను సన్నముగా నుండునని చెప్పుచుందురు; సత్యపథము కత్తివాయివంటిదని వేదములలో కూడ కలదు. కానియది పూర్తియైన సత్యము కానేరదు. మొట్టమొదట నదియట్లే యుండును. ఒక సారి నీమోహములుగాని మనసకడ్డుగులుచుండు మోహములను త్రెంచివేతువేని మార్గమెంతయో సులభమగును; విశాల మగును; ఆనందమయమగును. ఈవిశ్వమంతయు నీప్రకృతి యంతయు నీయడుగులకు మడుగులొత్తుచు నీకే సహాయము చేయును; సర్వమును నీపక్షము వహించును; మోహములు కష్టములు, బాధలు, పోరాటములు, వ్యతిరేక శక్తులన్నియు

నిన్ను భయపెట్టును; బెదరించి చూచును; కాని యవి నిజముగా నీకెట్టి యపకారమును చేయజాలవు. అవి నిన్నెదుర్కొనునపుడు నీవు కన్నెఱ్ఱజేసి వాని నెదుర్కొందువేని యంతటితో నవి శాంతించును; సృష్టియంతయు, ప్రకృతి యంతయు, నీకు 'దాసోహం' అగును; నీపాదములకడకు వచ్చును. దీనిని నీ వనుభవములో చూడగలవు.

రాముడు సత్యమును (సీతను) అన్వేషించుచుండెను. అతడు సత్యమును తిరుగ ప్రతిష్ఠింప యత్నించు చున్నపుడు ప్రకృతియంతయు నతనికి సేవజేసెను. వానరము లతనికి సైన్యమయ్యెను; ఉడుత వారధిని కట్టుటలో తోడ్పడెను శత్రువు నోడించుటలో పక్షులతని పక్షమున పోరాడెను. చివరకు రాళ్ళుకూడ నతనికి తోడ్పడెను. వాటిని నీళ్ళలో వేసినపుడవి తమధర్మమునే మఱచిపోయి నీటిపై తేలియాడి "మనమిట్లు ధర్మవిజయమునకు తోడ్పడుదుముగాక" అని యనుకొనెను. వాయువుకూడ నతనికే తోడ్పడెను. అగ్నిహోత్రుడతనికి సేవ జేసెను. అతడు విశ్వనాథుడయ్యెను. ఉన్నకష్టమంతయు మొట్టమొదటనే కలదు. ఏమివచ్చిన వచ్చునుగాక! నీవు సత్యమును విడనాడకుందువేని ప్రపంచమంతయు నొక యద్భుత ప్రపంచముగా మారిపోవును. నీవొక యసమాన ప్రపంచములో జీవించెదవు. దేవతలుకూడ నీకు గజగజలాడుచు సహాయము నొనర్చెదరు. ప్రకృతి యీవిశ్వ

పాలకునికొరకెదురు చూచుచుండును. నీవే విశ్వనాథుడవు; విశ్వాధిపతివి; సత్యవ్రతమునందు నీ వప్రమత్తుడవై యుధిష్ఠిరునివలె వెనుకకుగు వేయకుండిన చాలును. షామాను ఔబిజు అను నొక గొప్ప యోగి యుండెను. అతని తండ్రి కడుబీదవాడు. అతడు తనజీవితము నంతను బ్రహ్మజ్ఞానము నారయుటకే వినియోగించెను. అతడు తనశరీరము పుట్టిన సంగతియే మరచిపోయెను. అతనిన్యక్తి యీప్రపంచమందున్నట్లే యాతనికి తెలియదు. అతని కీప్రపంచము ప్రపంచమే కాదు! అతడు భగవంతుడు, విశ్వేశ్వరుడు, బ్రహ్మము. ఈవిధముగా నాపాదమస్తకపర్యంతము నతడీభావముననే మునిగియుండుటచే నతని ప్రతియణువము, ప్రతినాళము బ్రహ్మమునే జపించుచుండెను. అతడు వీధులలో బోవునపుడు ప్రజలందరు నతని రోమకూపములనుండి "నేను బ్రహ్మమును, నేను బ్రహ్మను" అను గానమునే వినుచుండిరి. అతని పెదవులనుండి "నేను బ్రహ్మను" అనుమాటలు తప్ప మరేవియు వినరావు. ప్రజలందరు నతనిచుట్టును మూగుచుండిరి. వారతడు బ్రహ్మఘాతకుడనియు, నట్టివానిని బ్రతుక నీయరాదనియు తలంచిరి. "నేను భగవంతుడను" అని యాతడేల మోసము చేయుచున్నాడు? కనుక నతనిని చంపివేయవలెననుకొనిరి. కాని అతనికిమాత్రము తనశరీరము శరీరము కాదు. ప్రపంచము ప్రపంచము కాదు. అతడు బ్రహ్మమే!

మరేమియును కాదు "నేను బ్రహ్మమును" అను మాటలతని నోటనుండి వాటంతటవియే వచ్చుచున్నవి. కాని అతనికా జ్ఞానమే లేదు! గాఢనిద్రలోనుండిన యొకమనిషి గట్టిగా గురకపెట్టుచుండును. అట్లాతడు తెలిసి చేయుటలేదు. అట్లే యితడును బ్రహ్మములో పరిపూర్ణముగా మునిగిపోయి సమస్తమును మరచిపోయెను. అయినను ప్రజలాతని చంపివేయ నిశ్చయించుకొనిరి. కాని వారెవరిని చంపుదురు? వారతని శరీరమును చంపవలెను. అతని శరీర మతని కది వరకే లేదు. అదెప్పుడును పుట్టనేలేదు. దానిని చంపుచో బాధ యెవరికి? అని నొకకవి చెప్పెనంచిరి. సూదిమొన వలెనున్న ఒకయినుప శూలముపైనతని హృదయమును గ్రుచ్చి యుదిమిపెట్టి యతనిని గిరగిర త్రిప్పుచు చంపివేసిరి. అప్పుడతని ముఖము దివ్యజ్యోతివలె దేదీప్యమానముగా ప్రకాశించుచు "నేను బ్రహ్మమును" అను గానమే ప్రతి రక్తరోమకూపము నుండియు వినవచ్చుచుండెను! శరీరము నశించెను. కాని యది యతని నెట్లు బాధింపగలదు? ఇది వరకే యాతని కది నశించెను. సత్యముకొరకు నీవు నీశరీరమునే కోల్పోవలసినను దానిని మనఃపూర్వకముగా సమర్పణ సేయవలెను; దానితో నీవు నీకట్టకడపటి బంధనముకూడ త్రెంచుకొనెదవు. ప్రపంచ బంధనముల కొరకు సత్యమునే విడనాడరాదు. ఆతడట్లా శిలువపై నల్లాడుచున్నపుడు కొన్ని

రక్తపుచుక్కలు భూమిపైపడెను. వాని నొకయువతి ప్రోగు చేసెను. ఆమెగూడ గొప్పజ్ఞాని. అతనివలెనే నామెయు విశ్వాసించుచుండెడిది. అప్పుడామె యా రక్తపు చుక్కలను మ్రింగివేసెను. వెంటనే యామె గర్భవతి యయ్యెను. ఆమెకొక చక్కని కుమారుడు కలిగెను. ఇతని చరిత్రనే రాము డిపుడు మీకు చెప్పబోవుచున్నాడు. ఇతడు శైశవమునుండియు తన పినతండ్రికంటెకూడ నెక్కువ బ్రహ్మజ్ఞానియే! బ్రహ్మమే! ఒకనాడొక సర్కసుకంపెనీ వారద్భుతచర్యలను ప్రదర్శించి రాజును మెప్పించిరి. ఆరాజు వారలకు వేయిరూప్యములు బహుమతి నొసగెను. కాని యిట్లు ప్రతిరోజు వేయిరూపాయల నిచ్చుట కిష్టములేక రాజువారి నవన్నియు మానివేసి యొక సింహముయొక్క వేషమును వేసి సంతృప్తిపరుపుమని యాజ్ఞాపించెను. పాపము వారు సింహరూపమును ధరింపజాలక పోయిరి; అది వారిచేతకాక పోయెను. ఇక రాజును సంతోషపరుచుటెట్లు? అట్లు చేయలేని చో రాజువారి యాస్తినంతను తీసికొనును. వారువిచారించుచు మనయోగిని సమీపించిరి. అతడు వారివృత్తాంతమును వినెను. అతడీ ప్రకృతినంతయు పాలించుచుండెను. విశ్వమంతయు నతనిదే! ప్రకృతి, విశ్వములు రెండును అతడే! సమస్తము నతనిలో నైక్యమైపోయెను. కనుక వారి యెడల జాలిగొని యతడు వారినోదార్చి తానే సింహ రూపమును

ధరించి రాజును సంతోషపరచెదనని చెప్పి పంపివేసెను. మరునాడు రాజు కొలువుదీర్చి యుండెను. వేనకువేలు ప్రజలా చిత్రమును జూడవచ్చిరి. మనుష్యుడు సింహరూపము నెట్లు ప్రదర్శించునా యని యందరును చూచుచుండ చటా లున నాసభామధ్యమున కొక నిజమైన సింహమే యురికి భయంకరముగా గర్జించుచు కేకలిడుచు రాకుమారు నొకనిని దంష్ట్రాగ్రముల కరచుకొని చీల్చివేసెను.; మరియొకనిని పైకెగురవేసెను! సభయాంతయు చెదరిపోయి యెవరికివారు పారిపోయిరి. చూచితిరా! ఈయోగి యదార్థముగా బ్రహ్మమే! భగవంతుడే! ఇతనికి శరీరజ్ఞానము లేదు; శరీరమే లేదు. ఈనాలుగడుగుల శరీరమే "నేను" అను సంకుచితభావ మతని లో పూర్తిగా నశించినది; ఈభావ మతని కర్తశూన్యము. అతడు బ్రహ్మము! బ్రహ్మము! ఆసింహములోనున్న భగ వంతుడుకూడ నతడే! కనుక నొక్కనిమిషము భావనజేసి నంతమాత్రమున నతడు సింహమయ్యెను. 'యద్భావం తద్భవతి' నీవెట్లుతలంతువో యట్లేయగుదువు. నీవు నీదివ్య త్వమును గ్రహించిదాని ననుభవమునకు తెచ్చికొందువేని నీకోరిక లన్నియు, నీయాలోచనలన్నియు తప్పకసిద్ధించును! అవి యానిమిషములోనే ఫలించును. ఇతడుసింహము కావ లెనను కొనుటతోడనే సింహమయ్యెను. ప్రదర్శనము ముగి సెను. యోగి వెంటనే వెడలిపోయెను. అతడు తిరుగమానవ

రూపమును దాల్చెను. రాజు క్రోధావేశపరు డయ్యెను. తన కుమారుని చంపిన యోగిపై పగదీర్చుకొనవలెనని యితడు నిప్పులు గ్రక్కుచుండెను. రాజభవన మంతయు విచార సముద్రమున మునిగిపోయెను. నగరమంతయు నల్ల కల్లోలము గావింపబడెను. వారందరును యోగివద్దకువచ్చి "ఈపిల్లవానిని మరల బ్రతికింపుము. నీవు వానిని చంప గలిగినపుడు వానిని పునర్జీవింప జేయుగల శక్తికూడ నీలో నుండవలెను. జీవము చనిపోయిన వానిని "దేవుని పేర పిలుచుచున్నాను. లెమ్ము! లెమ్ము! అతని ఘనతను వెల్లడింపుము; పునర్జీవమునొంది లేచి నిలువుము" అని మరల బ్రతికించిన నీవును యీపిల్లవానిని బ్రతికించుము" అని యోగిని బ్రతిమాలిరి. అతడు నవ్వుచు "దేవుని పేర నిన్ను పిలుచుచున్నాను. లెమ్ము! లేచిరమ్ము!" అనెను. కాని పిల్లవాడు లేవలేదు. అతడు బ్రతుకలేదు. తరువాత నాయోగి చిరునవ్వు నవ్వుచు "నేను పిలుచుచున్నాను నాపేర లేచిరమ్ము! నాయాజ్ఞను శిరసావహింపుము" అనెను. వెంటనే పిల్లవాడు పునర్జీవితుడై లేచివచ్చెను. కాని ప్రజలతనిని చూచి సహింపజాలక పోయిరి. "ఇతడొక వేషగాడు మ్లేచ్ఛుడు. తానే భగవంతుడనని ఘనతను బొందగోరుచున్నాడు. ఇతనిని చంపివేయువలెను ఇతని చర్మమునొలిపింపుడు" అని యాందోళన జేయసాగిరి. కాని యవన్నియు

యోగికెట్లు హాని చేయగలవు? అతడు తనశరీరమును తన 'నాలుగడుగుల రూపమును' భగవంతుడనటలేదు. అతని శరీరము నాపదివరకే చీల్చివేసెను. అది నశించి చాలకాల మైనది. అతడు వెంటనే వాడియైన తనగోళ్ళతో తనశరీరమునే ముక్కలు ముక్కలుగా చీల్చి వేసి, చర్మమునూడ బెరికి పారవేసెను. అప్పుడతడిట్లు గానము చేసెను "ఓయాత్మా! ఓయాత్మా! ఈప్రజల కేదియో కావలెనట! ఈప్రపంచము ప్రాణశూన్యమైన శవము వంటిది; (విషయభోగములన్నియు శవతుల్యములు) విషయభోగములకొరకు పరుగెత్తువారు శవముకొరకు పరుగెత్తు కుక్కలవంటివారు. ఇక్కడనున్న యీకుక్కల కీమాంసమును పడవేయుము.

నీవు సత్యమును గ్రహింపవలెనన్న ధర్మపథము ననుసరింపుము; సంగమును పోనాడుము; ప్రాపంచిక కోరికల కతీతుడవు కమ్ము; కామపాశములను, స్వార్థచింతనమును త్రెంచివేయుము; అటుచేయుచో నీవీ నిమిషమందే సత్యము కాగలవు. "ఇకను మరికొంత జ్ఞానమునిమ్ము! ఎక్కువజ్ఞానము! ఎక్కువజ్ఞానము!" అని మూర్ఖులు ప్రార్థించుచుందురు. మీరెట్టి ప్రార్థనలను చేయనక్కరలేదు. మీకోరికలును ప్రాపంచికవిషయ పాశములును మిమ్ము విడిచిన చాలును. మీప్రతికోరికయును మీ నిజాత్మలోని కొంతభాగమును కోసివేయుచున్నట్లు మీరెరుగుదురా? వాటిచే నీలోని

కొంతభాగము మాత్రమే నీకు మిగిలియున్నది. పరిపూర్ణ మానవుడు మనకెచ్చటనో గాని కానిపించడు. అతడే బుద్ధుడు; అతడే సత్యము. కామ క్రోధాదులు, అను రాగవిరాగములు మొదలగు సమస్తగ్రంధములను నీ లోనొక్కసారి పారద్రోలి జ్ఞానముకొరకు కూడ నెట్టి కోరికను కోరక సమత్వము నారాధించుచు నీ శరీరమును, నీవ్యక్తిని మరచి ప్రపంచమునే మరచిపోయి యొక్క నిమిషము ఓం ఓం! అని ధ్యానము చేయుచు "నాలోనున్న దెవరు?" అని ప్రశ్నించుకొనుము నీరక్తనాళముల గుండ రక్తమును ప్రవహింప చేయుచున్నదియు నీ శిరోజముల నభివృద్ధి చేయుచున్నదియు నీవు కాదా? ఈశరీరమును సృజించుకొనినది నీవు కాదా? ఈప్రపంచము కూడ నీసృష్టి కాదా? ఈ స్వప్నములన్నియు నీ సృష్టియే! నీలోనుండి వినున దెవరు? నీకంఠములోనుండి మాటాడున దెవరు? ఇవన్నియును చేయుచున్నది నీవు కాదా? ఇట్టి సూక్ష్మయిన్ని మహాద్భుతములను చేయగలుగునపుడీ ప్రపంచము మాత్రము దాని యొక్క సృష్టి కాదా? దీనిని గ్రహించుము; నీ బ్రహ్మత్వము నాస్వాదించుము; ఆత్మానందమున తేలియాడుము! కోరిక లన్నిటిని పారద్రోలి ఓం! ఓం! అని గానము చేయుము. నీవిట్లు కొన్ని నిమిషములు చేయగలుగువేని నీ శరీరమంతయు నాపాదమస్తకపర్యంతము జ్ఞానముతోనే నిండిపోవును. నీవే జ్ఞానమైనపుడిక జ్ఞానముకొరకేల పరితపించెదవు! రాగమే

నిన్ను నీ నుండి విడదీయుచున్నది. నిన్ను బంధించున దేది? పేరుప్రతిష్ఠలకొరకు పాకులాడుచుంటివా? అవి నీకు సుతరామువద్దు. ప్రాజ్ఞత్వము నాశించుచుంటివా? దీనికొరకు కాశీకిపోకుము! 'ప్రపంచము నుద్ధరించు' నని కోరుదువా? అదియును తప్పు. ఈసలహా నీకసమంజసముగా తోచవచ్చును. ప్రపంచము నీసహాయము నాశించునంతటి కార్పణ్యగ్రస్తముగా నేలయుండవలెను? అట్టియుపకారమునకై బలిపశువు కేల గురికావలెను?

నీ ధర్మమును, నీకర్మమును నీవసనముగడనై వేర వేర్పుము! కర్మ! కర్మ! కర్మయే ఆనందము; కర్మలో మగ్నుడవు కమ్ము! జ్ఞానమునకు మారుపేరే కర్మ. కర్మ నీకు జ్ఞానమునకు దారిచూపును. నీవు కర్మ నిష్ఠ చేయవలెను గాని నీచేయుద్దేశములను కనిపెట్టరాదు. ఆత్మస్వాతంత్ర్యము స్థాపించువలె నీవుకర్మక్షేత్రమున నిలువవలెను; నీవొకయువరాజవు. యువరాజు రంగమున క్రీడనసలుపునట్లు నీవును కర్మను సల్పవలెను. ఆనందము, తృప్తియు కర్మలోనే యుండును. మనము సర్వస్వతంత్రులము; మనల నేవిషయములును బంధింపజాలవు.

సాధారణముగా "మనమట్లుచేయుట విధియైయున్నది." అని చెప్పుచుందురు. విధిమనపై నేల రాజ్యముచేయవలెను? నీ వెవరికిని దాస్యుడవు కావు. నీకునీవే యీశ్వరు

డవు! నీవొక కార్యమును పూనుకొనెదవు. అదియే నీకతి పవిత్రమైనది; అతిధర్మయుక్తమైనదిగా కాన్పించును. నీవు దానినే పూర్తిచేయవలెను. నీవు కాళీగానున్నపుడు పని చేయక నీవొకచోట కూర్చుండినపుడు నీబ్రహ్మత్వమును నీదివ్యత్వమును అనుభవింపుము; ఆస్వాదింపుము. ఇంతకంటె మహోత్కృష్ట కార్యమేదియు నుండజాలదు. అప్పుడు నీరాగములన్నియును మాసిపోవును. కర్మచేయుటకు ఫలాపేక్ష యవసరమనియు, రాగములవసరమనియు చెప్పుచుందురు. ఇది వట్టిభ్రమ! అట్టివాటినన్నిటిని విడనాడినప్పుడే నీకెట్టి బాధ్యతలును యుండవు; నీవుసర్వస్వతంత్రుడవు కాగలవు. నీబంధములను బాధ్యతలును భారములను నీవే తెచ్చిపెట్టికొని వాటినుండి రక్షింపుమని యితరులను ప్రార్థింపనేల? జ్యోతుల కెల్లపరంజ్యోతివినీవేయైనపుడు జ్యోతికొఱకునీవింకెవరినిప్రార్థించెదవు? ఇదియే రహస్యము! నీవు స్వతంత్రుడవు. నిన్నెవరు బంధించిరి? నీకోరికలే నిన్ను బంధించుచున్నవి. ఇంతకన్న నీకు వేరుశత్రువులు లేరు. నీనుండియే ప్రపంచములోనున్న శక్తులన్నియు, నాకర్షణయంతయు ప్రవహించుచున్నది. ఈప్రపంచములోనున్న యద్భుతములన్నియు నీభావలే! కోరికలన్నియు నశించుచో నీవఖండసచ్చిదానందమే యగుదువు నీవేల భయపడుచున్నావు? "ఇది పోవును; అది పోవును" అని భయపడుచున్నావు. ఇరుగుపొరుగువారిని

చూచి భయపడుచున్నావు ఆక్షేపణలకు భయపడుచున్నావు! దీనికి కారణమేమి? నీకు మంచి పేరు రావలెను! కీర్తి రావలెను. అను కోరిక యుండుటే దీనికి కారణము. నీవు సక్తుడవగుచున్నావు. అది నిన్ను మంపు కురాయివలె ముంచుచున్నది. భయము విచారము మొదలగునవన్నియు కోరికల ఫలితము కాదా? నీవొక రాజుదగ్గర లేక ధ్యక్షునిదగ్గర చేతులు నలుపుకొనుచు నీ యవిధేయతలను చాటింతువు. నీ వతని ప్రసన్నత నభిలషించి నానాకుటచేతనే యిట్లు జేయుచున్నావు. నీకట్టికోరికలేనినాడు నీవే ప్రభువులకెల్ల ప్రభుఁడవగుదువు. ఒకటొకటిగా నీకోరికలన్నియు నశించునపుడు నీవఖండ సచ్చిదానందమున నోలలాడెదవు! చూచితిరా! మీరు సత్యపథమున క్రొత్తగా సాధింపవలసిన దేదియును లేదు; మీకోరికలచే మీరు తెచ్చిపెట్టుకొనిన బంధనములను, దాస్యమును బాపుకొనుటే మీరు చేయవలసిన కృషి యని రాముడు మీకు హితము నొసగుచున్నాడు. ఓం! ఓం! ఓం!

ఓగృహము లానందధామము లెట్లగును?

భారతదేశమున క్రూరచిత్తుడైన నొక యజమాని యుండెను. అతడు తన నౌకరులను చిత్రముగా బాధించుచుండెడివాడు. ఒకనాడతని నౌకరు షడ్రసోపేతమైన మధురాహారములను తయారుచేసెను. వాటిలో కొంచెమైనను నౌకరునకు మిగల్చకుండ నంతయు తానే తినివేయవలెనని

ఆయజమాని యొక్క వ్యాజమును పన్ని, "మనము దీనినిప్పుడు తినవద్దు; తెల్లవారిన తరువాత తినవచ్చును కనుక నిప్పుడు నిద్రపొమ్ము" అని చెప్పెను. రాత్రియేమియు తినకుండ పరుండుచో యుదయమున నౌకరు కేమియు లేకుండ తానే తినవచ్చునని యత డాశపడెను. ఆనౌకరు కేయుపేక్షమునో పాఎ వేయవలెనని యతడనుకొనెను. "మన మిప్పుడు నిద్ర పోవుదము రాత్రి మనలో మంచికల, గొప్పకల యెవరికి వచ్చునో వాడీభక్ష్యమునంతను తినవలెను. రెండవవాడు మిగిలిపోయిన యొంగిలిముక్కలను తినవలెను. అని యాతడు చెప్పెను. తెల్లవారెను. యజమానియు నౌకరును భక్ష్యముల నారగించుటకు కూర్చొనిరి. నీవేమికల గంటివని యజమాని యానౌకరు నడిగెను. "అయ్యా! మీరు యజమానులు. అగ్రస్థానము మీదికనుక మొట్టమొదట మీకలను చెప్పుటయుచితము. తరువాత నాకలను నేను మనవిచేసికొందు" నని యతడనెను "ఈనౌకరు చదువులేని మూర్ఖుడు; అజ్ఞాని. వీడే గొప్పకలను సృష్టింపజాలడు" అని యజమాని తనకల నేకరువుపెట్టెను. "నాకలలో నేను భారతసామ్రాజ్యాధిపతినైతిని. అంతేగాక యూరపుదేశములోని చక్రవర్తులును, అమెరికా రాజ్యాధిపతులును భారతసామ్రాజ్యమునకు బానిసలైరి. నేను భారతచక్రవర్తినై వారినందరను

పరిపాలించితివి" అని యతడు తనకలనుచెప్ప 'నీవేమికలను గంటివి'అని యానౌకరు నడిగెను.

పాపమానౌకరు రాపాదను స్తకపర్యంతము వణకుచు 'అయ్యా నాకట్టి గొప్పకల లేవియును రాలేదు' అనిచెప్పెను. ఆయజమాని భక్ష్యములన్నియు దనకేవచ్చునని యుబ్బి పోవుచుండెను. ఆనౌకరు "నాకలలో నాకొక వికృతవేష ధారిణియగు భయంకర రాక్షసి కాన్పించెను" అనిచెప్పెను. తరువాత నేమిజరిగెను? అని యజమాని యుత్సాహముతో ప్రశ్నించెను. "దాని చేతిలోనొక తళతళలాడు కత్తి యుండెను. వాడు నన్ను దానితో జంపుటకు పరుగెత్తుకొని వచ్చుచుండెను. అతడునన్ను చంపుటకు సిద్ధమాయెను" యజమానికీ కథనువిన్నకొలది సంతోషమధికమగుచుండెను. "వాడునిన్నేల చంపవచ్చెను? అప్పుడు నీవేమిచేసితివి" అనియజమాని నౌకరునడిగెను. "అయ్యా! వాడు నన్నా భక్ష్యములను భక్షింపుమనెను. లేదా నీతలనరికెదనని కత్తి ఝుళిపించెను" నీవప్పుడేమి చేసితివి? "ఏమి చేతును! కిక్కురు మనకుండ వంటయిల్లుజేరి భక్ష్యములను కాజేసితిని" అని యతడు బదులుచెప్పెను. "అప్పుడు నన్నేల లేపకపోతివి?" అని యజమాని వానిని మరల ప్రశ్నించెను. "అయ్యా! మీరు సర్వప్రపంచమునకును సార్వభౌములైరిగదా! మీదర్బారులో నెందరో పృథ్వీపతులుండిరి. తుపాకుల

తోడను, విచ్ఛకత్తులతోడను బారులుతీరిన భటావళి యుండెను. నేను మీసమీపమునకు వచ్చుచో వారునన్ను పొడిచి చంపెదరు. నాకు తటస్థించిన మహావిపత్తును మీతో విన్నవించుకొనుటకు వీలుచిక్కక నేనాభక్ష్యముల నారగించితిని." అని యతఁడు చెప్పగా యజమాని నిర్విణ్ణుడయ్యెను.

మీరును ముందెప్పుడో రాబోవు స్వర్గమునుగురించి యూటలూరుచు ప్రస్తుతమును జారవిడుచుచున్నారు. మీకలలన్నియు గర్ణశాస్త్రవ్యములుగనే యున్నవి. మీరు మీకలలో యాకాశసౌధములను నిర్మించుకొనుచున్నారు. మన 'మిది చేయవలెను; అదిచేయవలెను.' లేనిచో వెంకటేశ్వరులవారు కోపపడుదురు; సత్యనారాయణమూర్తి స్వర్గమునకు పోనీయడు. అనుభయములకు లోనగుచున్నారు. రాక్షసభయము చే తన ప్రస్తుతభక్ష్యములను భక్షించి తృప్తినొందిన యానౌకరువలె మీరును మీప్రస్తుతములను గమనించుటెంతయు నుచితము. మీరు మీప్రస్తుతమును గురించి తగుశ్రద్ధను తీసికొందురేని భవిష్యత్తు, మీయూహాప్రపంచము, తన తనశ్రద్ధను తానే తీసికొనను. మీకేది ప్రియతమమో, మిమ్మేది వెంటనే యానందమున నోలలాడించునో దాని కొరకే మీరు మొదట ప్రయత్నింపవలెను. ధర్మము మొట్ట మొదట స్వగృహములోనే ద్యోతకము కావలెనుగదా!

దుఃఖము, విచారము, బాధ, మనఃక్లేశము మొదలైనవేమియు లేకుండ భార్యాభర్త లెట్లు తమ యుద్వాహమును సార్థకము చేసికొనగలరు? అను విషయమును మనము చర్చింపవలసియున్నది. "ఓకృష్ణుడా! ఓబుద్ధుడా! ఓజీసస్! మా బాధలను తొలగింపుము. మమ్ము విచారములనుండి తప్పింపుము" అను ప్రార్థనలను వినుచుందుము. రాముడు మీకు చెప్పునదేమన మీ మరణానంతరము వారు మీ బాధ తొలగింప వచ్చును తొలగింపక పోవచ్చును. కాని యీజీవితములో నున్నంత కాలము మీ బాధలను తొలగించునదెవరు? జీవితములో భర్తయే భార్యకు 'కృష్ణుడు' కావలెను; రక్షించువాడు కావలెను. అట్లే భార్యయే భర్తకును కృష్ణుడు 'రక్షించునది' కావలెను. కాని యిప్పుడట్లు జరుగుటలేదు భార్య భర్త కొరకు రాక్షసి యగుచున్నది. భర్త భార్య కొరకు సైతానగుచున్నాడు. మీలో నానందము లేదు! స్వర్గము లేదు! ఈ పరిస్థితులను మార్చుటెట్లు? ప్రతిభర్తయు, ప్రతి భార్యయు సన్యాసమును స్వీకరింపవలెను. అదియే యదార్థ మార్గము. సన్యాస మనుటతోడనే మీ దేహము గగుర్పాటు జెందుచున్నది; మీరు భయపడుచున్నారు. కాని సన్యాసము లేనిదే మీ గృహములు స్వర్గధామములు కాజాలవు. సన్యాసమన నొకదురభిప్రాయము ప్రబలియున్నది. దానికి సరియైన యర్థము మీకు తెలియుటలేదు. సన్యాస

మన హిమాలయారణ్యములలో మ్రగ్గుటకాదు; దిగంబరులగుటకాదు; దండకమండలములను స్వీకరించుటకాదు; శిఖాయజ్ఞోపవీతములను విడిచిపెట్టుటకాదు. ఆదే సన్యాసమగుచో వివాహితులు దానినెట్లాచరింపగలరు? వారు భార్యాభర్తలుగా జీవింపవచ్చును. వారి కిండ్లు వాకిండ్లు ధనధాన్యములు నుండవచ్చును. ఇవియే లేనిచో వారికి సన్యసించుట దేనిని? త్యాగముచేయుట దేనిని?

సుత, సతీ, మిత్ర పరిచారికాదులతో గూడి గృహస్థధర్మములను జక్కగా నిర్వర్తించు ననేకమహేశ్వరులు సన్యాసమునకు పాత్రులని హిందూమత గ్రంథములు చాటుచున్నవి. సన్యాసమనగా ప్రపంచమును విడిచి, సంఘమును త్యజించి, ప్రతిదానిని ద్వేషించి, యరణ్యములకు పోవుటయను దురభిప్రాయము కలదు. ఇది సన్యాసమునకర్థమెంతమాత్రము కాదు! హిందువులు తమ నిత్యగృహజీవితములో గూడ సన్యాసమునే వరింపవలెను. అట్లుకాక వేదాంతమంతయు, యీసన్యాసతత్వమంతయు, నేకొద్దిమందికో మాత్రమే యైన యెడల దీనిని నడిగోదావరిలో పారవేయుట సర్వోత్కృష్టము. ఈసన్యాసము ప్రతివారికిని యుండవలెను. సన్యాసములేనిదే యేవిధమును నుత్కృష్టుడు కాజాలడు; ఏకవియు కవిత్వమును జెప్పజాలడు. ఇదిమీకు చాల యాశ్చర్యముగా కాన్పింపవచ్చును. నెపోలియను, వాషింగు

టను అలెగ్జాండరు, సీజరు, కృష్ణుడు, రాముడు మొదలగు వారందరును విజయభేరీ మ్రోగించుటకును జాతులపై ప్రభుత్వము చేయుటకును సర్వసేనాధిపతులై జగచ్చక్రము పరిపాలించుటకును సర్వసంగపరిత్యాగముచేసి ప్రపంచాతీతులుగ నుండవలెనుగదా! వారు ప్రశాంతమనస్కులు; ధీరస్వాంతులు; నిర్మల హృదయులు; అచంచలభక్తులు; వారి సర్వశక్తులను వారొకే వస్తువుపై, నొకే లక్ష్యముపై కేంద్రీకరింపవలెను. ఇతరపరిస్థితు లేమియు వారిని చలింపజేయ రాదు. దీనిభావమేమి? దీని యర్థ మేమి? ఇదియితరవిషయముల నన్నిటిని త్యజించుట, సన్యసించుటకాదా? ఈసన్యాస మెవరి కెక్కుడుగానుండునో వారు ధన్యులు! నెపోలియను యుద్ధరంగమున కొంటరిగావచ్చి తనపై నురుకనున్న శత్రుసేనానివహమునంతను 'ఆగుడు' 'ఆగుడు' అనునొక్క మాటతో నాపివేసెను! వారందరు నతనికి వశులైరి! దీనికి కారణమేమి? ఈశక్తియంతయు నతని కెచ్చటనుండి వచ్చుచున్నది? సర్వమును సన్యసించుటచేతనే, తనయాత్మలోనే తాను మగ్నుడగుటచేతనే, తన దివ్యతత్వమున లీనమగుటచేతనే యతని కీయద్భుతశక్తి చేకూరినది అది యతనికి తెలియవచ్చును! తెలియకపోవచ్చును. అతడు తన శరీరమును, మనస్సును, సర్వమును మరచిపోయి వాటి కతీతుడయ్యెను. అతనికి ప్రపంచమే లేదు! అట్లే న్యూటనుకూడ

ప్రపంచమునకు దన యద్భుతవేదాంతములు, శాస్త్రాదులను సమర్పించుటకీసన్యాసముచే కలిగియుండెను. అతడు తన శరీరమును, మనస్సును, సమస్తమునుగూడ మరచిపోయెను. అతడు తన యింటిలో కూర్చొనెను. కాని యతని కాయిల్లు యిల్లుగాదు; స్నేహితులు స్నేహితులుగారు. ఇవేమియు నత నికి లేనట్లేయుండెను. ఎంతనిర్లిప్తత! అతడేమియు చేయుట లేదని ప్రజలనకొనెదరు. అతడేమియు చేయుటలేదని ప్రజలను కొనుచున్నపుడే యతడు సర్వశక్తివంతుడగుచున్నాడు. పైకతడు జడునివలెనున్నాడు; సర్వమును సన్యసించినాడు, కాని యతడు సర్వశక్తివంతుడగుటలేదా? ఋషీకులు ఈమహా మేధావులు, ఈకవిశేఖరులు, ఈయుత్కృష్టపురుషు లందరును తమకు తెలియకుండగనే సన్యాసమును స్వీకరించు చున్నారు.

ఈసన్యాసమే జ్ఞానము. జ్ఞానసన్యాసముల కొకటే యర్థము. జ్ఞానమనగా మన మనుకొను విషయగ్రహణము కాదు. అదికూడ నీకుచాల సహాయకారియే! కానియది నీకు శాంతి నొసగజాలదు. అదియదార్థజ్ఞానముకాదు. త్యాగమే సన్యాసమే యదార్థజ్ఞానము; ఆత్మజ్ఞానము; సత్యజ్ఞానము. నీనిజతత్వజ్ఞానము ఈజ్ఞానమును నీవు బుద్ధిద్వారమున తెలిసి కొంటి వనుకొనుము; అంతటితో సంతృప్తియుండునా? అది చాలునా? అది కొంత మేలును చేయును. కాని యదియు

నసంపూర్తియే! నీవు జ్ఞానివి కావలెనన్న, నీకీజన్మలోనే మోక్షము చేకూరవలెనన్న నీభూతలమే నీకు స్వర్గసదృశము కావలెనన్న నీవీదివ్యజ్ఞానమును గ్రహింపవలెను; నీవే బ్రహ్మము; నీవేఆదివ్యతత్త్వము; నీవే యీపర అవ్యక్తశక్తివి. నీవే యీపరంధామము అను జ్ఞానమును కలిగి యుండవలెను. ఈజ్ఞానమును నీవుబుద్ధిచే గ్రహించిన చాలదు; నీభావప్రపంచమున నీకార్యకలాపరంగమున నీరక్తనాళములగుండ, నీనాడీమండలమంతటను, నిది యదియునదేల బాహ్యాభ్యంతర శరీరమంతటను, నీజీవితమంతటను యీదివ్యభావమే యీబ్రహ్మభావమే ప్రకాశింపవలెను. అప్పుడే నీకు జీవన్ముక్తి సిద్ధించును. ఈజ్ఞానమే సన్యాసము. ఈజ్ఞానము నీకు కలుగుచో నీవు సన్యాసివే యగుదువు!

అడవులకు పోవుట యొకసాధనము మాత్రమేకాని పరమావధి కాదు. అది విశ్వవిద్యాలయమునకు పోవుటవంటిది. విశ్వవిద్యాలయములో మనము జ్ఞానసముపార్జన చేసికొందుము. కాని యచ్చటనే శాశ్వతముగా నుండిపోవలెనను విధికలదా? ఇట్లే నీజ్ఞాన సంచయముకొరకు కొంతకాల మరణ్యములకు పోవచ్చును. కాని యరణ్యములకు పోవుటే సన్యాసమని వేదాంతశాస్త్ర మెచ్చటను బోధించుటలేదు. నీస్థలములోగాని, నీపదవిలోగాని, నీశారీరక కృత్యములతోగాని సన్యాసమునకెట్టి జోక్యమును లేదు. నీవెచ్చటనున్నను

సన్యాసము నీకుమరింత వన్నెదెచ్చును; జయమును చేకూర్చును; నీశక్తులకు దోహదము నిచ్చును; నీయధికారముల నభివృద్ధిజేయును. నీబలమును, యుత్సాహమును నినుమడించును; నిన్ను భగవంతుని జేయును. అది నీవిచారములను నీదుఃఖములను, నీభయములను బారద్రోలును. నీవు భయరహితుడవు, నానందమయుడవు నగుదువు.

వివాహితుడీసన్యాసము నెట్లుసాధింపగలడు! భార్యాభర్త లొండొరుల సౌఖ్యము నభివృద్ధిచేయ సమకట్టుదురేని యీసన్యాస నేడే చక్కబడగలదు. భార్యాభర్త లొండొరులకు కృష్ణులు గారేని మీభగవద్గీతలు, మీగ్రంథరాజములు నిరర్థకములు. దేవాలయములలోను, క్రిస్టియను చర్చిలలోను, మతసభలలోను "మీరు మీసర్వమును త్యజింపవలెను; మీయైశ్వర్యములు మీసంపత్తులు, మీశరీరములు మీవికావు. అవి భగవంతునివి" అని బోధింపబడుచున్నది. ఈజ్ఞానముతో మీరిండ్లకు బోవుచున్నారు కాని యింటికి పోవుటతోడనే "ఏమండోయి నాకో కాసులపేరు చేయించరు! ఓబనారసు చీరయినా కొనరుకదా!" అని భార్యదగ్గరకు చేరును "అబ్బ! నాదగ్గర డబ్బులేదు" అని యతడు బదులుచెప్పును. దీనియర్థమేమి! పిల్లవాడువచ్చి "నాన్నగారు! నాన్నగారు! ఇట్లురండి" అనును. నీవు "మాచెల్లెలు, మాఅబ్బాయి, మాపిల్లవాడు, మాయింట్లోవాళ్లు, మాపిన

తల్లి'' అని ప్రారంభింతువు. ఇవన్నియు దేవాలయములో దేవునకు సమర్పింప బడినవే! ఇంటికి వచ్చుసరికి యివన్నియు ''నాకొడుకు నాచెల్లెలు'' అగును. ఇక్కడ నివి దేవునివికావు! ''నేను నీదాసుడను; నీవాడను; నాసమస్తమును నీదే! నీవప్రసాదమే! నీకే సమర్పించుచున్నాడను'' అను పెద్దపెద్ద మాటలన్నియు తాత్కాలిక భావములన్నియు, భార్యాబిడ్డల ముఖము చూచుటతోడనే పలాయన మగుచున్నవి.

ఇట్టిరోజులలో నాధ్యాత్మికాభివృద్ధియు, గృహస్థజీవితమును యుత్తర దక్షిణధృవము లగుచున్నవి. 'వాటి కెచ్చటను సామరస్యము కుదురుటలేదు. దేవాలయములో జరిగిన దంతయు గృహములో నదృశ్యమగుచున్నది. పెనిలోపీయను నామె పగలంతయుఁకష్టపడి త్రాసును పెనివెట్టుచు రాత్రి దానినంతను విప్పివేసెడిదట' అట్లేమీరును మీదేవాలయములలోను, మీప్రార్థనలలోను జప, తపములలోను, మీయాధ్యాత్మికాభివృద్ధిని పెనివెట్టుకొనుచు స్వగృహములలో దానిని విప్పివేసి కొనుచున్నారు. వ్యవహారములిట్లే నడుచుచో మోక్షమార్గము కాన్పింపజాలదు మీరుభగవంతునితో పరిహాస మాడకుందు రేని, మీప్రార్థనలన్నియు బూటకములు కాకుండనుండవలెనన్న మీరీవిషయమై జాగరూకతతో ప్రవర్తింపవలెను. భార్యాభర్త లొకరినొకరు రక్షించుకొనవలెను ''నేను నిన్ను ప్రేమించుచున్నాను'' అని పతిజ

లందురు. ఎంతమోసము! ఎంత యాత్మవంచన! నీవు నీభార్యనుగాని, భర్తనుగాని నిజముగా ప్రేమింతువేని నీవామెకొరకు లేక యతనికొరకు దేనినైనను త్యజింపవలెను. మీరట్లు చేయుచున్నారా? లేదు; లేదు; భార్యభర్తను తనస్వాధీనము చేసికొనవలెనని చూచును. భర్త భార్యను తన పశ్వాదివాహనములు మొదలైన సొత్తువలెనే కలిగి యుండవలెనని చూచుచుండును. ఒకరికొకరు బానిసలు కావలెనని కోరుచుందురు. కాని మీరు నిజముగా నొకరి నొకరు ప్రేమించుకొనుచో నొకరిమంచి కొకరుతోడ్పడ వలెను. ఒకరియభివృద్ధికొకరు సహాయపడవలెను; నిజము గా మీరట్లు చేయుచుంటిరా? చేయుచున్నట్లు మీరనుకొన వచ్చును. కాని మీరు పొరపడుచున్నారు. సోదరా! ఒకరి విషయ సౌఖ్యముల కొకరు దోహదము నిచ్చుట యానంద మును చేకూర్చుట కానేరదు; అది యథార్థానందము కాదు. ఆనందమునకదే మార్గమైనయెడల నీప్రపంచములో నన్ని కుటుంబములును సంతోషసాగరమున తేలియాడవలసినదే! అట్లున్నవా? కుటుంబములలో సంతోషము కాన్పించు చున్నదా? లేదు! లేదు! వెయ్యింటి కొకటియైన నట్టి కుటుం బము లేదు. వారికి సంతోషమేల లేకపోవుచున్నది? అన్యో న్యానందము నెట్లు చేకూర్చుకొనవలెనో, అన్యోన్యాభివృద్ధి నెట్లు జరుగగలదో వారికి తెలియకుండుటచే దుఃఖమే

శరణ్యమగుచున్నది విషయములోలను యానందాభివృద్ధి కానేరదు. "ప్రేమించుట యన దుఃఖములను మెడకు కట్టుకొనుటే" అను సామెత కలదు. చరిత్రకారులును, నవలా రచయితలును, యితరప్రజలును అందరును యీ యనుభవమునే బలపరుచుచున్నారు. ప్రేమించుట యన దుఃఖమును మెడకు కట్టుకొనుటయట! కాని యిట్టి దుఃఖమును తెచ్చిపెట్టుచున్నట్టి ప్రేమలో నేమైన దోషమున్నదా? లేదు. లేదు. ప్రేమను వినియోగించుటలోనే దోషమంతయు కలదు. దానినెట్లు వినియోగింపవలెనో యెరుగక దుఃఖములను తెచ్చిపెట్టుకొనుచున్నారు. కాళింది చిన్నకృష్ణుని మ్రింగివేసెను. అతడు దాని యుదరకోశమున ప్రవేశించి తనచేతనున్న కత్తిచే నాసర్పము యొక్క హృదయమును చీల్చివేసెను. హృదయము రెండు వ్రక్కలై సర్పము మృతిచెందెను. శ్రీకృష్ణుడు యథాప్రకారము పైకిలేచివచ్చెను. చూచితిరా! ప్రేమయన నేమి! ప్రేమయన కృష్ణుడు; భగవంతుడు. అది హృదయమున ప్రవేశించును. అది భో[illegible]లాలసుని హృదయమున ప్రవేశించి యచ్చట స్థానము నేర్పరచుకొని హృదయమధ్యమున, నాయువుపట్టున జేరుటతోడనే దానిని చీల్చివేయును. ఫలితమేమగును? హృదయము వ్రక్కలగును. విచారము, దుఃఖము, బాధ, ఏడ్పులు "రొమ్ములు బాదుకొనుట, కళ్ళుపటపట లాడించుటలు" మొదలగునవన్నియు

ప్రాపంచిక ప్రేమఫలితములు. ప్రాపంచిక ప్రేమయెప్పుడు నిష్ఫలించును. నీ వేవిషయమునుగాని దానికొరకే ప్రేమింపుము. దానియందు సంగివఁడవు వేని తత్క్షణమే శ్రీకృష్ణభగవానుఁడు నీలో ప్రవేశించును; నిన్ను పొడిచివేయును. హృదయము చెక్కలై పోవును. విచారగ్రస్తుఁడవై, రోదనము చేయుచు "అయ్యా! ఈ ప్రేమ యెంతక్రూరమైనది. ఇదినన్ను ధ్వంసము చేసినది," అనుకొనుచుందువు. లక్ష్మిని విశ్వసింపకుము. భగవంతునే నమ్ముకొనుము. విషయములకొరకాశింపకుము. నీ యాత్మయందే విశ్వాస ముంచుము. విషయములు విచారములను తెచ్చిపెట్టును. వాటిని పూజించుట విగ్రహారాధన. ఈశరీరములన్నియు విగ్రహములు; ప్రతిమలు; చిత్రపటములు. నీవొకపటమును పూజించుచు దానిలోనున్న వ్యక్తిని నిర్లక్ష్యము చేయుట విగ్రహారాధన గాదా? నీస్నేహితుడు తనపటము నొకటి నీకిచ్చెననుకొనుము. నీవు దానిని ముద్దిడుచు, ప్రేమించుచు, పూజించుచు నీస్నేహితుడే వచ్చినపుడతనిని నిర్లక్ష్యము చేయుట తగునా? అది న్యాయమా? అట్లయిన నీస్నేహితుడు పటమును నీయొద్ద నుంచునా? అతనిని జ్ఞాపకముంచుకొనుటకే కదా యది నీకొసంగబడినది? నీ వాపటముయొక్క యజమానినే పూజింపవలెను. స్మరింపవలెను. ఈప్రపంచములోని వస్తువులన్నియు భగవంతుని ప్రతిమలు; భార్యాభర్తలీప్రతిమలకే

దాసు లగుచున్నారు. విగ్రహారాధనను సల్పుచున్నారు. యజమానిని, భగవంతుని మరచుచున్నారు.

భారతదేశమున నొకసమాధిమీద రాముడొక మృత శాసనమును జూచెను. దానిపై నిట్లుండెను. "మృతుడైన నాబిడ్డ డిచ్చట స్థాపింపబడెను. అతడు నాహృదయము నావరించెను; నేనతనినే దేవునివలె కొల్చితిని. కనుక భగవంతుడు నాకు ధర్మమును ప్రసాదించినాడు. మేము విడిపడుట చాల యవసరమయ్యెను" దీని నొకస్త్రీవ్రాసెను. ప్రపంచ విషయము లిట్లే పాలింపబడును. మనమీ ప్రతిమలను యథార్థముగా నుపయోగింతుమేని యవి మనతో నుండవచ్చును. లేనిచో నవి వెంటనే తీసికొనబడును. ఇదియే సన్యాసము. ప్రతిగృహమున నిట్టి సన్యాసమునే యాచరింపవలెను.

మీకు మరియొక యుదాహరణమును చూపెదను. ఇచ్చట స్త్రీలు, పురుషులు, ప్రియులు మొదలగువారున్నారు. మిమ్ము ప్రేమకు బురికొల్పునదేది? ఆకర్షించునదేది? శరీరమా? కండ్లా? చెవులా? చర్మమా? ముక్కా? కాదు, కాదు. అవియే ప్రేమ కారకములగుచో ప్రాణముపోయినతరువాత కూడ వాటియందు మీకు ప్రేమకలుగవలెను. కానిమృత శరీరమును మీరుప్రేమించుటలేదు. మీరు దానిని తోసి వేయుచున్నారు; శ్మశానమునకు సాగనంపుచున్నారు. శరీ

రములలోనున్న 'తత్త్వమే' ప్రాణమే, శక్తియే, ఆత్మయే మిమ్మాకర్షించుచున్నది; ప్రేమను పురికొల్పుచున్నది. ప్రతి వాని కంఠములోనుండియు చూచునది యంతరంగమునన్న భగవంతుడే! అతనిశరీర మొకప్రతిమ ఒకపటము; ఒక వాసము లేక వస్తు. ఈ వస్తువుధరించు వ్యక్తికంటె దుస్తునే యెక్కువగా నేల ప్రేమించెదవు? దానిని ధరించు అంతరంగిక సత్యమునే ప్రేమింపుము. కొద్దిగా సోచన చేయుచో సత్యము నీకే తెలపడగలదు.

కొండ రెక్కడు చాకచక్యమును, లావణ్యమును కలిగియుండుటను నీవు చూచుట లేదా? దీనికి కారణమేమి? ఇది యెచ్చటనుండి పుట్టుచున్నది. ముక్కు, చెవులు మొద లగునవి దీనికి కారణము లగునా? కాదు. కాదు. వాటి యందము వాటిలోనే మడగియుండును. చాకచక్యమే లావణ్యము. లావణ్యము నీలోనున్న యాత్మనుండియే ఆవిర్భ వించును.

ఈశక్తి, యీచాకచక్యము, యీకదలిక యెట్లు కలుగుచున్నవి? నీవు పర్వతముల నెక్కగలవు. గుట్టలకెగ బ్రాకగలవు. ఎచట్కైనను నడచిపోగలవు. కాని ప్రాణము పోవుటతోడనే యీశక్తి యంతయు నెచ్చటకుపోవుచున్నది? శరీరముకు నీలోనున్న యాత్మ మునపటివలె సహాయము

చేయుచుండుటచే నది నిర్జీవమగుచున్నది. కనుక నీశరీరము లోనుండి నీకండరముల కదలించునది, నీశిరోజములకు దోహదము నొసంగునది నీలో రక్తస్రావమును కలుగచేయునది ఏది? అదియే విశ్వశక్తి, విశ్వాత్మ, బ్రహ్మము. అదియే నీవు. నీవు చనిపోవునపుడు నిన్ను నలుగురు మోయవలసి వచ్చుచున్నది. జీవించియుండగా నీ 180 పౌనుల శరీరము నవలీలగా కొండలనెక్క, గుట్టలనెక్క మోయగలిగినదెవరు? ఆశక్తి యనిర్వాచ్యము; అదృశ్యము. కాని అది నీలోనేయున్నది. అదియే నీలోనున్న బ్రహ్మము. అందరిలోనుగల బ్రహ్మము. అదియే ప్రతివ్యక్తియొక్క కదలికకును మూలకందము. మానవుడు నిద్రపోవునపుడు వానికన్నులు చూచుటలేదు. చెవులు వినుటలేదు. అతడు చనిపోవునపుడు ఇంద్రియము లన్నియు యథాస్థానములో నున్నను వ్యాపార మాగిపోయినది; దీనికి కారణమేమి? లోపలనున్న దేవత్వము వీటికి సహాయము చేయకపోవుటే దీనికి కారణము. లోపలనున్న దేవత్వమే యీబాహ్యచలనమునకంతకును కారణము; జీవిక. దీనిని మీరు గుర్తింపవలెను. నీవెవరినైనను చూచునపుడు వారికండ్లలోనుండి నిన్ను తిలకించునదెవరు? అది యంతరంగముననున్న బ్రహ్మము ఇంద్రియములన్నియు దుస్తులు. ఈప్రపంచకములోని ప్రజలు ప్రేమించునపుడు బాహ్యములను, దుస్తులను ప్రేమింతురు. సత్యమును విడిచి

దానిఛాయను, అసత్యమును మోహింతురు. ఈపాశమునకై వారు దుఃఖముల ననుభవింతురు. ఈయజ్ఞానమును తరింపుము. భార్యాభర్తలు పరస్పరము బ్రహ్మమునే భజింతురు గాక! దానినే చూడగలుగుదురు గాక!

సర్వమును బ్రహ్మమయమే కావలెను. సర్వంఖల్విదం బ్రహ్మ. భార్య భయంకర నరకద్వారము గాక బ్రహ్మమును ప్రతిబింబు దర్పణమే యగునుగాక! అట్లే భర్తయు భార్యకొక బ్రహ్మప్రతిపాదకదర్పణము కావలెను గాని పిడిగుద్దులగాయములు కాగూడదు. భార్యాభర్త లీసాధన నెట్లు చేయగలరు? ఈయోగ మెట్లువలంబనీయము?

భార్య భర్తను రక్షింపవలెనన్న మొట్టమొదట నతని నామె బాహ్యకలుషములనుండి కాపాడవలెను. అత డవివాహితుడుగానుండుచో ననేక మోహములకు గురియగుచున్నాడు. అతడు ప్రతిగాలికి నూగులాడుచు తెన్ను తెలియక నిటు నటు కొట్టుకొను నావవంటివాడు. బ్రహ్మజ్ఞానము లేని మానవుని మోహము లెదుర్కొనును. కనుకనే భార్య మొట్ట మొదట వాని నీదుర్గతినుండి కాపాడవలెను. కాని సామాన్యముగా నిట్లుజరుగుటలేదు; భార్యలు భర్తల నీదుర్గతినుండి తప్పించుటకు మారుగా తామే వారికి మరింత భారమగుచు వారి నధోగతికి క్రిందదీయుచున్నారు. ఇది మనయొద్దనున్న

రూప్యముల నన్నిటిని యిచ్చివేసి పెద్దనోటును తెచ్చి పెట్టు కొనినట్లుండును. రూప్యముల భారము తగ్గినది. కాని యీ యొక్క నోటు మరింత భారమైనది. బాహ్యమోహము లన్నియు పోయినవి కాని యీ మోహ మొక్కటే వానిని మించినది. ఒకనాడొక గుఱ్ఱము దుష్టులవలన తనకు కలుగు చున్న బాధను తప్పించుకొనుటకై యొక మానవుని చెం తకువచ్చి వానిసహాయము నడిగెను. అతడు "నావద్ద బా ణములున్నవి. నేను వానిని సంహరించెదను. కాని నీపై స్వారీచేయ నీయవలె" నని చెప్పెను. ఆగుఱ్ఱము దానికొప్పు కొని వానిని తనపై నెక్కించుకొనెను. వాడు బాణములతో దుష్టులను సంహరించి యింటికి వచ్చెను. గుఱ్ఱము చాల సంతోషించి వానికి నమస్కరించి "నేను పోయివచ్చెద సెల విండ"నెను. "నీ వెచ్చటకు పోయెదవు? నీయుపయోగము నాకిప్పుడు తెలిసినది. కనుక నిన్ను పోనీయను. నీవు నేటినుండి నానౌకరుగా నుండవలె"నని నిరోధించెను. చూచితిరా! గుఱ్ఱ మునకు దుష్టులబాధ పోయినదికాని యది తన స్వేచ్ఛనే పోగొట్టుకొనవలసి వచ్చెను!

అట్లే మానవుడును వివాహమైన తరువాత బాహ్య మోహమునుండి తప్పించుకొనినను తనభార్య మోహపాశము లలో జిక్కికొని కథలోని గుఱ్ఱమువలె నిరంతర దాస్యమును సంపాదించుకొనుచున్నాడు. కాని స్త్రీ మానవునెట్లు రక్షింప

గలదు? ఎట్లురక్షింపవలెను? భార్యభర్తను వశపఱచుకొన బ్రియత్నింపజనదు. భర్తకూడ నట్లేచేయువలెను. అప్పుడే వివాహమున కర్థముండును; అది పవిత్రమగును. లేనిచో నూరుమంది క్రైస్తులువచ్చినను వేయిమంది కృష్ణులువచ్చి ననులాభము లేదు. ఎన్ని బైబిలులున్నను ఎన్ని ఖురానులున్నను ఎన్ని వేదములున్నను ప్రపంచము దుఃఖతోకవలె నేటికినివం కరగనే యుండుటకు కారణమేమి? దుఃఖమును నరకమును కల్పించు యదార్థకారణ మట్లే యుండ నిక మరెట్లుజరుగును? మనగృహములలోనే కుళ్ళంతయునుండ మనకు మోక్ష మెచ్చటనుండి యూడిపడును? భార్యాభర్తలు పరస్పరకళ్యా ణమును కోరనిచో మఱి మెచ్చట? దేవుడెచ్చట? స్వర్గ మెచ్చట? ఈయుగము రైళ్ళయుగము. విద్యుద్యుగము. కనుక మతమునకు స్వస్తిచెప్పబడుచున్నది. ఓహిందువులారా మహమ్మదీయులారా! క్రైస్తవులారా! ప్రపంచసౌభాగ్యము చేకూరవలెనన్న మానవలోకదుఃఖోపశమనము కలుగవలె నన్న మొట్టమొదట మీరీవైవాహిక సంబంధములను సంస్క రించుకొనవలసియున్నది. భార్యాభర్తలొకరినొకరు కాపాడ వలెను. ఒకరినొకరు వశముచేసికొనవలెనను కోరిక నశింప వలెను. నీవందరకును స్వేచ్ఛనొసంగుచో నీవును స్వేచ్ఛ ననుభవింతువు. నీవితరులను బానిసలను జేయుచో నీవుకూడ బానిసవగుదువు. ప్రతిక్రియకును తత్తుల్యమైన ప్రతిక్రియయుండి

తీరును. ఆమె నీకు బానిసయగుచో నీవామెకును బానిసవగు దువు. ఈయుపన్యాసము మీకు చాల భయంకరమైనదిగ కాన్పించవచ్చును. సత్యమెప్పుడును భయంకరాకారముననే యుండును. ప్రజలెప్పుడును దానిని సంతోషసహితముతో స్వీకరింపరు సోక్రటీసు, జీససు మొదలగు వారిగతి యేమైనది?

ఒకడు పశువుకొమ్ములకు త్రాడుకట్టి రెండవ కొనను తనచేతిలో నుంచుకొనెను. అతడాపశువు తనకు నౌకరు, లేక బానిసయైనదని గర్వించుచుండును. కాని అది తనకెంత బానిసయైనదో తానును దానికంత బానిసయే యగుచున్నాడను సంగతి గ్రహింపజాలకున్నాడు! అదియతని కెట్లు బానిసయగుచున్నది? అది తననుండి పారిపోజాలదు. కనుక తనబానిస యగుచున్నదని యతని యభిప్రాయము. అదియే కారణమైనచో తానమాత్ర మాపశువునుండి యెట్లు తప్పించుకొనగలడు? అతడు త్రాడును విడిచిపెట్టి నచో, పశువుకు బానిసకానిచో పశువుకూడ స్వేచ్ఛనే కలిగియుండెడిది. పశువును తనకు బానిసను చేసి యతడును దానికి బానిస యయ్యెను.

ఈప్రపంచములో హిందూదేశములోనేమి అమెరికా యిగ్లండు ఫ్రాన్సు మొదలగు మరే దేశములలోనేమి ప్రపం చమంతటను చాలవరకు కన్నికుటుంబములును దుఃఖములకు

పాల్పడుట లేదా? విచారములును, బాధలును వాటిని క్రుంగదీయుట లేదా? "స్వర్గతుల్యమైన గృహము. ఆనంద ధామమైన గృహము" అని చెప్పకొనుచుందుమే! ఎంత మోసము! అట్టిది వెయ్యింటి కొక్కటికలదా? కల్ల! కల్ల! ప్రజలెందుకు బాధల పాలగుచున్నారు? కుటుంబములేల నరక కూపములగుచున్నవి.? నీహృదయాంతరాళమున నీకుటుంబమానంద ధామము కావలెనని నీకు లేదా? అట్లున్నచో గృహమును పరిహాసపాత్రము చేయుటకును విచారకారణముల నాశ్రయుము ఈవిషయమై యుపన్యస్తినెంచుము శ్రద్ధాళువుకమ్ము. కుటుంబములలో సామరస్యము లేకపోవుటకును. ఆనందము శూన్యమగుటకును ప్రకృతి ధర్మములను గ్రహింపకపోవుటయే కారణము. వారు ప్రకృతి విధానమెట్లున్నదో, పరిణామ మార్గమెట్టిదో గ్రహింపలేకున్నారు. నెమ్మది నెమ్మదిగా క్రమక్రమముగా మనయంతరంగ బ్రహ్మమును బ్రతివారును అందరును చేరుటే పరిణామవిధానము, ప్రకృతి యీపరిపక్వస్థితికే పనిచేయుచున్నది. ఇదియే మనపరమావధి ప్రజలీ తత్వము నెరుగక పోవుటచేతనే ప్రపంచములో తమయునికికే తీరని యాటంకములను కల్పించుకొనుచున్నారు.

ఈపరిణామ విధానమున కనుకూలముగనే భార్యాభర్తల సంబంధమేర్పడవలెనుగాని తద్విరుద్ధముగ నుండరాదు. స్వేచ్ఛయే, మోక్షమే ప్రకృతి విధానము. నీభార్యకు

స్వేచ్ఛ నొసంగుచో నీకును స్వేచ్ఛకలుగును, కాని దీనియర్థ మేమి? స్వేచ్ఛయనగా నేసంబంధము లేకుండ నన్ని సంబంధములను త్రెంచుకొనుటయా? స్త్రీపురుషులు స్వైరవిహారులు కావలెననియా? అదియెంతమాత్రమును కాదు. ఈవిధముగ స్వేచ్ఛకలుగనేరదు. అది బానిసత్వమే యగును. స్వేచ్ఛ యనగా "మీరు మీశరీరములను విశ్వసింపకుడు. వానియందు మోహమును చూపకుడు మీయంతరంగముననున్న భగవంతునే విశ్వసింపుడు. మీరు బాహ్యమును ప్రేమింపకుడు. మీయాత్మలనే ప్రేమింపుడు. అజ్ఞానమునుండి విడివడుటే స్వేచ్ఛ; దీనినేమీరు వృద్ధిచేసుకొనవలెను" మేము కృష్ణుని, రాముని పూజింతుమని ప్రజలు చెప్పుదురు. మీరు మీభర్తలను, భార్యలను మొదట పూజింపవలెనని రాముడు మీకు హితబోధచేయుచున్నాడు. మీరు పూజింపవలసినది విశ్వసింపవలసినది, భార్యాభర్తల రక్తపుముద్ద లెంతమాత్రమును కావని మరల మరల చెప్పుచున్నాను. ఈబాహ్యశరీరము, చర్మము లోపలనున్న యాత్మను, భగవంతుని చూపు అద్దము మాత్రమే యని గుర్తించెదరుగాక!

పక్షి చిగురు చిగురున యెట్లుగంతులు వేయునో చూడుము! అదియూగులాడుచుండు నొకచిన్న రెబ్బపైనతి తేలికగా కూర్చొనును. ఆరెబ్బ యూగులాడుచుండుట నది గ్రహించియు తనకు రెక్కలు గలవని తెలియుటచే నిర్భ

యముగా గానము చేయుచుండును. ఆ రెబ్బపైకిని క్రింద
కును యూగులాడుచుండును. కాని అది భయపడుటలేదు.
అది యారెబ్బపై కూర్చొనినను తన రెక్కలమీదనే యాధా
రపడి యుండును. అదెప్పుడును తనరెక్కలనే నమ్ముకొని
యున్నదిగాని యారెబ్బను నమ్ముకొనుటలేదు. ఇట్లేమీరును
జీవింపవలెను. అదియే యదార్థ జీవితము. విషయము
లారెబ్బవంటివి. ఆత్మయే మీ రెక్కలు. నీవెచ్చటనున్నను
నీభార్యాబిడ్డలపైనీకెట్టి సక్తతయున్నను నీవువారినాశ్రయింప
కుము; నీహృదయమున వారికెంతమాత్రమును స్థానమును
నొసంగకుము. నీవిట్లే భావించుచు నీభార్యాబిడ్డలనుగూడ
నిట్లే జీవింపజేయవలెను. అప్పుడు నీవు వారినుండి ముక్తుడ
వగుదువు. వారు నీనుండి ముక్తులగుదురు. పరాధీన మెంత
మాత్రమును లేదు. పరిపూర్ణస్వేచ్ఛ! పరిపూర్ణ స్వాతం
త్ర్యము! ఇదియే మనహక్కు!

ఒకనాడొక యద్భుతమైన చిత్రపటము విక్రయము
కున తేబడెను. ప్రతివాడును దానినిచూచి విస్మయమంది
ముందుగనే కొనుటకు త్వరపడెను. అందులో నొకరాణియు
చక్రవర్తియు, రాకుమారులును యుండిరి. వీరందరును రాజ
మందిరమున హంసతూలికా తల్పములపై నుండిరి. ఆదృ
శ్యము రామణీయకముగా నుండెను. కాని ఆ రాణి చాల
జ్వరతీవ్రతచే బాధపడుచు చనిపోవుటకు సిద్ధముగానుండెను.

రాజు రాకుమారులు భోగన నేర్పాటగిరి. మీరుకూడ నాచిత్ర పటమును జూచిన కొనవలెననియే కోరుచున్నారు. ఆరాణి కెంతయో సామ్రాజ్యమున్నది; సర్వైశ్వర్యములును కలవు. కాని చనిపోవుచున్న యీ రాణివలె గాని నశించుచున్న యీరాజు వలె గాని రాకుమారులవలె గాని మీరెవరైనను నుండ గోరెదరా? మీ రాస్థితిని మాత్రము కోరకుడు. మీరు మీగృహములలో మీకుటుంబములలో సాక్షులవలె, భగవంతుని వలె నుండవలెను. ఎట్టిసంగమును నెట్టిమోహమును నెట్టి బంధనములును మిమ్ము బాధింపరాదు. మీమనస్సో, హృదయము సీమలలో పరిపూర్ణశాంతియే తాండవమాడ వలెను. అవి యెప్పుడును బ్రహ్మమునే భావనచేయువలెను. మీగృహ విషయముల నన్నిటిని మీరాపటమును జూచినట్లే చూడ వలెను. నీవాపటమును సాక్షివలె చూచునపుడు నీకది యెంతయో రామణీయకముగనున్నది. కాని నీవే యారాణి వగుట కొప్పుకొందువా? నీవందులో జిక్కుకొనుచో సర్వ మును దుఃఖమయమగుచున్నది. మఱిమీ ప్రపంచవిషయము లలో జిక్కుకొనినపుడే దుఃఖమును వాటిని సాక్షీభూతముగా చూడగలిగినపుడే యానందమును కలుగుచున్నవి.

ఇదంతయు మీశాస్త్రవిరుద్ధముగా కాన్పింప వచ్చును. విషయములతో జోక్యము లేకుండ సంగములేకుండ నభివృద్ధి జరుగు టెట్లు? గృహము బాగుపడు టెట్లు? అని మీరడుగ

వచ్చును. ఇది బాలపాఠము. మీరెప్పుడు సంగము నొందుదురో అప్పుడే మీయభివృద్ధి యారంభింపబడుచున్నది. నీవు వ్రాయునపుడు వ్రాతదానంతటదే జరుగుచుండును. అప్పుడు “నేను వ్రాయుచున్నాను” అను అయథార్థాత్మ యొంతమాత్రమును తలయెత్తుటలేదు. అదియచ్చట లేదనియే చెప్పవలెను చేయిదానంతటదే యెట్లు వ్రాయగలుగుచున్నది? నీకించిదాత్మను, నీయహంకారమును నీవా విషయములలోనికి ప్రవేశింపలేదు. కనుకనే యిది సాధ్యమగుచున్నది. “ఆహా! నేనెంత బాగుగ వ్రాసితిని! ఎంతఅద్భుతముగ వ్రాసితిని!” అని నీవనుకొనుట మొదలుపెట్టినచో తప్పక నీవు ప్రమాదములను జేతువు. నీ వ్రాత కాటంకము కలుగును.

మన యహంకారము శూన్యమైనపుడే పనియంతయు చక్కగా జరుగుచుండునట్లు దీనివలన తెలియుచున్నది. సన్యాసమనగా యీ కించిదాత్మను, యీయహంకారమును విడనాడుటే యని గ్రహింపవలెను. సూర్యుడు ప్రకాశించుచున్నాడు; నదులు ప్రవహించుచున్నవి; పుష్పములు వికసించుచు పరిమళగంధమును దశదిశలను వ్యాపింపజేయుచున్నవి. వీటిలో నెచ్చటను “నేను చేయుచున్నాను. నేను గొప్పదానను నేను కాంతి నిచ్చుచున్నాను.” అనుభావమే లేదు. ఇచ్చట పని జరుగుటే కాన్పించుచున్నది. ‘అహం’ లేదు. ఇదియే సన్యాసము.

సూర్యునికర్మవలెనే చంద్రనక్షత్రములకర్మవలెనే నీకర్మను అహంకారశూన్యముగా చేయుము. అప్పుడే నీపని జయప్రదము కాగలదు; అప్పుడే నీవు యథార్థముగా నేకర్మనైనను జేయగలుగుదువు. యోధాగ్రేసరు లందరును, ఉత్కృష్టపురుషులందరును యీరహస్యమునే కలిగియుండిరి. వారు సూర్య, చంద్రులవలె 'అహం' ను మరచిపోయి తమ పనిని సాధించుకొన గలిగిరి. నీవు విషయములందు సక్తుడవైనగాని కార్యసాఫల్యము కాదను దురభిప్రాయమును, అజ్ఞానమును విడనాడుము. అప్పుడే నీకార్యమునకు సౌష్టవము చేకూరును. నీవెప్పుడును శాంతినే కలిగియుండవలెను; ఖేద మోదములకు చలింపరాదు. శాంతి; శాంతి; అచలత్వము; శరీరము మాత్ర మెప్పుడును పనిచేయుచుండవలెను; చలనమును కలిగియుండవలెను; శరీర మెప్పుడును పనిచేయుచుండుట; ఆత్మచలింపక శాంతిని వహించుట; ఇదియే నీధర్మము ఇదియేస్వేచ్ఛ! ఇదియేసన్యాసము; జ్ఞానము. బంగారుకాంతుల నీను సూర్యకాంతియు, వెండితీగెలను మించు చంద్రకిరణములును, రత్నకంబళులకీడగు పచ్చని పచ్చికయు సస్యసంపదలు మొదలగు ప్రకృతిదృశ్యము నీకండ్లపై నెంత మృదువుగా, నెంతయాహ్లాదకరముగా, నెంతయథార్థముగా, సంపూర్ణముగా, నఖండముగా పడుచుండునో అట్లేవిషయములనుకూడ నీవు గ్రహింపవలెను. ప్రకృతిదృశ్యమంతయు కం

డ్లపై పడుచున్నను కండ్ల కెంతమాత్రిమును భారము కలుగుటలేదు కదా! కండ్లకు స్వేచ్ఛయే కలదు. ఇట్లే యీప్రపంచములోను గృహములోను, కుటుంబములోను నీస్థితి భారరహితముగా నిర్బంధరహితముగా నుండునుగాక! నీవీమాయ నంతను, దృశ్యప్రపంచము నంతను విషయముల నన్నిటిని చూచుచు నసంగుడవగుదువు గాక! యీదార్థతత్వమును, పరిపూర్ణ సత్యమును గ్రిహించినపుడే యీస్వేచ్ఛయు నీజ్ఞానమును కలుగగలవు. నీబ్రిహ్మత్వమును గ్రిహించుచో గ్రహతారకములుకూడ నీయాజ్ఞకు బద్ధముకాగలవు. నీవుదీనిని గ్రిహించుచో యీవిశ్వమంతకును గూడ నధిపతివి కాగలవు. నీవు దీనిని గ్రిహించుచో నీవ్యవహారములన్నియు నీవ్యాపారము లన్నియు వాటంతటవియే చక్కబడగలవు. అప్పుడు జయము నీకొరకే ప్రాకులాడును గాని నీవు జయముకొరకెంతమాత్రిమును ప్రార్థింపనక్కరలేదు. ఈవిశ్వమంతయు నీకు బానిస యగును. నీకు సర్వసౌభాగ్యములును చేకూరును.

---

# పాపము—దానియుత్పత్తి

వేదాంతోపదేశము లనర్థదాయకములుగా నున్నవని కొందరు వాగొనుచుండుట నేనువింటిని. హిందువుల వేదాంత

మిది యేనైనచో హిందూదేశము రాజకీయముగా నధోగతి పాలగుటకు కారణములు తేటతెల్లముగ నున్నవని కొందరనుచున్నారు. ఇదియే భారతదేశమునకు స్వదేశమైనచో యీ వేదాంతమే ప్రపంచమతము లన్నిటికంటెను మిన్నయైనచో నేఁడు భారతదేశమింత యంధకారకూపమున నేలపడి యుండవలెను? క్రైస్తవమతము నవలంబించిన దేశము లన్నియు నేఁడు మహోన్నతదశ ననుభవించుచున్నవి? అని మఱియొకరు ప్రశ్నించుచున్నారు.

ఈప్రశ్నలకిప్పుడు సమాధానముల నిచ్చుచో నసలు విషయమును మన మీసాయంకాలము విడిచిపెట్టవలసి యుండును. మఱియొక యుపన్యాసములో నీ విషయములన్నియు సభ్యులను దిగ్భ్రమ నొందించునట్టి సమాధానములతో చర్చింపఁబడును.

మహమ్మదీయుల మతగ్రంథమైన అల్కొరాను అను పుస్తకములో నొకచోట యిట్లు వ్రాయబడెను. "మీరు దుష్ట బుద్ధులను అపవిత్ర జీవితమును చేపట్టవచ్చును. త్రాగుడు, విషయభోగములు మొదలగు వానిలో మగ్నమై పోవచ్చును. అప్పుడు మీ స్వనాశమును మీరే తెచ్చిపెట్టుకొందురు."

ఒకనాడొక మహమ్మదీయుడు తనివితీర త్రాగుచు తుచ్ఛశరీర సుఖములందు మునిగి తేలుచు మైమఱచియుండ

నొక మహాత్మునివద్దకు వచ్చి యతనిని ప్రశ్నించెను. అతడు మూర్ఖుడైన పవిత్రుని గాంచి యాత్మనాశమును తెచ్చుకొనుచున్నాడని చివాట్లుపెట్టెను. అప్పు తాగుబోతు వెంటనే తన సత్యవర్తనమైన మహాత్ముడు వ్రాసిన సూత్రములోని మొదటిభాగమును అప్పచెప్పెను. "మీరు మీయిష్టమువచ్చినట్లు త్రాగి సంతోషించుచుండవచ్చును" అని కలదు. మహాత్మా, మీరు దీనిని వ్రాసి యున్నారని యతడు చెప్పెను.

అప్పుడా మహాత్ముడా త్రాగుబోతుతో నిట్లనెను. "సోదరా నీవు సగములో నాగిపోవలదు. దానితరువాతనున్న పంక్తినిగూడ చదువవలెను" నీవు నీ స్వనాశమును తెచ్చి పెట్టుకొందువు అని రెండవభాగము గాదా? దానిని నీవేల విడిచిపెట్టితివి? "ఈలోకమున రాసులోనున్న గాని తాను ఆచరింప గలవాడు ప్రపంచములో నొక్కడును నుండడు గదా. కనుక నన్ని భాగములను మాత్రమే యాచరింపనిమ్ము. కొందరు కొంచెము మాత్రమే సదాచరణను జేసికొని రాగలరు. మరికొందరు ఎక్కువ భాగమును నాచరింపవచ్చును. అంతేకాని సంపూర్ణముగా బ్రతివిషయమును నాచరింపగలవారెవ్వరు నుండజాలరు. ఈసూత్రమునందలి మొదటిభాగమును బూర్తిగా చూడమని నీవు నన్ను బాధించెదవు. ఇందులోని మొదటిభాగమునే నన్నాచరింపనిమ్ము" అని యాత్రాగుబోతు మారుపలికెను.

చూచితిగా! ఆత్మానుభూతియొక్క తర్కమునుగాని వేదాంతమునుగాని మీరవలంబింపరాదనియే రాముడు మీకుపదేశించుచున్నాడు. ఆసూత్రమునంతను పూర్తిగాచదివి దానిసారాంశమును గ్రహింపవలెనేగాని యర్థోక్తిలో నాగిపోవుటాత్మహత్యయే యగుచున్నది.

ఒకప్పుడు రామునియొద్దనొక బంగారు గడియారముండెడిది. ఆగడియారపుగొలుసుకు వ్రేలాడుచు విలాసార్థముగా నొకబొమ్మగడియారముండెను. అదితిరుగునది కాదు. కాని దాని ముండ్లను మనము త్రిప్పుటచే నదెప్పుడు నొక్కగంట కొట్టుచుండును. ఎప్పుడు నొంటిగంటేకాని దానికి ద్వైతము లేదు. నీవొక్కడవే కాని యనేకముకావు. నీవే బ్రహ్మము. దేశకాలములకు కార్యకారణములకు నుదాసీనుడవై యుండుటే నీధర్మము. ఈయన్నింటిని పాలించవలసినవాడవు నీవే కాని నీపైనవి యాజమాన్యము వహింపరాదు. అవి నీస్వకపోల కల్పితములు గాని వేరొండు కాదు. రెండు, మూడు అనునవి అయథార్థములు. ఈయొక్కటి కాలపాశమున కతీతమైనది.

ప్రశ్న:—గృహస్థు బ్రహ్మజ్ఞానమును పొందగలడా?

ఈప్రశ్నకిప్పుడు సమాధానమీయక ప్రస్తుతవిషయమును ముచ్చటింపవలసినదని యొకరనిరి. రాముని కన్నివిషయములును స్వంతములే! ఈవిషయమునుగురించి మీరు

పూర్తిగా విందు లేని మీకు శుభము చేకూరగలదు. కొన్ని
విషయము నిప్పుడు మొదలుపెట్టుట మీకు విరుద్ధము
కాన్పించవచ్చును. మీ దేశాచారముల కది వ్యతిరేక
కావచ్చును. కాని రాముడిట్టి యాచారములను లెక్క
గొనడు. ఈయాచారములకన్న రాముడు మనస్సే యెక్కు
గౌరవించును. ఈ ప్రశ్నకు వేదాంతమిట్లు సమాధానమిచ్చు
చున్నది. "రోగికే యౌషధము ప్రయోగింపబడుచున్న
ఆరోగ్యవంతునకౌషధమే యక్కరలేదు. విషయములు
నెక్కువగా మనస్సునై యనేక సుఖపరంపరగలుగును, ఆ
లకును పాల్పడవలసినది ముఖ్యావసరమని వేరుగ చె
వలెనా? యథాన్యాయముగా గృహస్థాశ్రమమును నడప
వాడు బ్రహ్మచారికన్న సులువుగా బ్రహ్మజ్ఞానమును పొం
గలడు. కాని యతడాయాశ్రమమును తిన్నగా నడప జా
నిచో బ్రహ్మజ్ఞానమును పొందజాలకపోవుటే కాక నంతకం
కధః పతితుడగుచుండును. భార్యాభర్తల యదార్థసంబం
మును నిర్లక్ష్యము చేయుట చేతనే సుఖపరంపరలు మాన
లను పీల్చివేయుచున్నవి. ఇంత ప్రాముఖ్యమైన విషయము
మనమేల విడిచిపెట్టవలెను? వివాహమునకు సాగిన సన్యాస
ములను గురించి మనమిప్పుడు విచారింపజాలము. ఈ
త్కృష్టవిషయమును మరియొక యుపన్యాసమునందు ముచ్చటి
చెదను.

రాముని (రామతీర్థ) వివాహమైనతరువాత భార్యాభర్తలు రెండేండ్లు ప్రత్యేకజీవనము గడిపిరి ఇది సంకల్పము కాదు. యదార్థము. వివాహమనర్థదాయకము కానేరదు. కాని గృహస్థాశ్రమమును నడపుటలోన జాగ్రత్తయు, దార్ఢ్యలత్వమును కొరబడినపుడే మహానర్థములు సంభవించుచున్నవి. భయము, విశ్వాసము లేమి పెరుగుట, రూపములలో భ్రమపడుట, "నేను శరీరమును; నా భార్య శరీరము; ఒకరిపైనొకరు ఆధిపతులు; భార్య భర్త భర్త" యను నిట్టివిపరీత నికృష్టభావములు ఉత్పన్నములైనపుడు వివాహమాత్మనాశనమునకు దారి చూపును. ఇట్టిపరిస్థితులలో బ్రహ్మజ్ఞానమెన్నటికిని జేకూరదు.

పెనిలోపి యను నొక గ్రీసు దేశపు స్త్రీ కలదు. ఆమె కష్టించి కొంత కాలములో తయారుచేసిన వస్త్రమును మరి కొంత సేపటికి విప్పివేయుచుండెడిది. ఈవిధముగా వస్త్రము తయారగుట గగనకుసుమముగాదా? తనుకష్టపడి సాధించిన దానిని త్రుటికాలములో నాశనము జేయు వాడభివృద్ధినెట్లు పొందగలడు? వేదాంతము సంపూర్ణ జవసత్త్వములను సంపాదింపమనియు, పవిత్రప్రేమతో నోలలాడవలెననియు, ప్రేమయని పిలువబడునట్టి స్వచ్ఛశరీర మురిపెములనువీడి తుంగో త్తుంగ ప్రేమతరంగముల నాలింగన మొనర్పవలెననియు నిర్భయముగా బోధించుచున్నది. భర్తకాని, భార్యకాని

శరీరమాత్రులుగనే కాన్పించుచురేని యభివృద్ధి కిచ్చుట తావులేదు. అట్లయినచో ప్రజలు వివాహమాడకూడదా? యని మీరడగవచ్చును. వివాహమనర్థముకాదని యిదివరకే చెప్పియుంటిని. వివాహము యొక్క ప్రయోజనము మారి పోవలెను. వివాహము మిమ్ముద్ధరించుట కొకసాధనమని మీరుగుర్తెరింగినపుడే యది మీకు సహాయకారి కాగలదు; వివాహము కామసంతృప్తి కొరకేర్పడిన బానిసత్వమేయగుచో నీవు తృష్ణ తీర్చుకొనినకొలదియు నీదాస్యము ద్విగుణమగుచు నిన్నధోగతి కీడ్చుకొని పోవుచుండును.

మతప్రవక్తలు స్త్రీ 'నరకద్వారము' అని తరుచు చెప్పుచుందురు. రాముడు (రామతీర్థ) దీనిని అంగీకరింపజాలడు. ఒకడు వీధిగుండపోవుచు [అతని జేబులో నొకసారాబుడ్డి గలదు.] నొక మతబోధకుని కలుసుకొని జయిలుమార్గ మేది యని ప్రశ్నించెను. అతడు జయిలును చూడవలెనని యభిలషించుచుండెను. ఆమతబోధకుని చేతిలో నొక బెత్తముండెను. అతడు దానితో సారాబుడ్డినిచూపి "యిదియే జయిలుకు మార్గము; దగ్గరతోవ; ఇదినిన్ను తప్పక నచ్చటికి గొనిపో గలదు" అని చెప్పెను. స్త్రీనిగురించి యిట్లే చెప్పుచుందురు. ఈప్రపంచమొక పెద్దజయిలు. ప్రస్తుత వివాహపద్ధతులు మనల నచ్చటకే తోడ్కొని పోవుచున్నవి. స్త్రీపురుషులొకరి నొకర ధోగతికి గొనిపోవు వారలే యగుచో వేదమును సృజిం

చిన ఆభగవంతుడే స్త్రీనన్వేషింపమని పురుషుని హృదయ ఫలకమందు మరియొక వేదము (సాక్ష్యము) నేల సృష్టించి నాడు? ఇవి పరస్పర విరుద్ధములు. ఈబంధమునకొక యంత రార్థమున్నది. ఈబంధమును నరకరూపముగా మార్చుచున్న దజ్ఞానమే కాని మరియొకటికాదు. మన మీయజ్ఞానమును గర్హింపవలెనే కాని వివాహబంధ మెంతమాత్రమును దూష్యముకాదు. ఈయజ్ఞానమును పోగొట్టుటెట్లు? ఇచ్చట నొక సున్న యున్నది. దీని నొక దశాంశచుక్కకు కుడిప్రక్క జేర్చినయెడల దానివిలువ హెచ్చుచున్నది. సున్నకు స్వతః విలువలేదు. కాని దానికి మనమిచ్చు స్థానమునుబట్టి విలువ యేర్పడుచున్నది, కనుక నీవిషయములో మారునది స్థానమే మీభావమే ప్రధానము. పురుషుడు తన భార్యతో నానం దము నేల పొందుచున్నాడు? దీనిని మనము పరీక్షించినగాని యీసమస్య విడివడజాలదు. ఈయానందము, యీసౌఖ్యమే మానవులను బానిసగా తయారుచేయుచున్నది. ట్రోజ ను యుద్ధము దీనికి సాక్ష్యము నిచ్చుచున్నది. ఒకకన్యనాయిక యగుటకును మరియొకతె కాకపోవుటకు నిదియే కారణము. ఈవిషయానంద మొక్క స్త్రీనుండియే కలుగుచున్నదనుకొనుట కేవలము పొరపాటు; ఈమర్మమును మనము తెలిసికొన వలెను. ఆమెలోగాని, యామెశరీరములోగాని యానందము లేదు. ఆనందమంతయు మనము ప్రేమించు వస్తువులోనేయు

న్నదా? అట్లయినచో భార్యాభర్తలిరువురు నెల్లపుడు నొకరి కొకరానందమును గూర్చగలుగుచున్నారా? ఇట్లెప్పుడును జరుగుటలేదు. నీవొకసారి విషయసౌఖ్యము ననుభవించిన తరువాత నెట్టిస్థితిలో నున్నావు? నీకిక దానివలన నానందము కాన్పించుటలేదు. నీలో పుంస్త్వము లేనపుడామె నీకానందమును చేకూర్చగలుగుచున్నదా? నీభార్య రోగపీడితురాలైనపుడు, ఆమె యవిశ్వాసురాలైనపుడు లేక నీవస్వస్థత జెందినపుడామెయందు నీకానందమేమి కాన్పించుచున్నది? ఇక్కడ నిద్దరు పరిచ్ఛిన్నవ్యక్తులున్నారు. ద్వంద్వము ద్యోతకమగుచున్నది. ఈద్వంద్వము లేనప్పుడు సంపూర్ణసామరస్యము కుదురుచున్నది. అప్పుడేకత్వమేకాని యనేకత్వముండనేరదు. అప్పుడు సంభవించుస్థితిని వర్ణింపదరముకాదు. అది యనిర్వచనీయము; శరీరము శవముకాదు. ఈప్రపంచము ప్రపంచముకాదు. స్వర్గము! ఐక్యత! స్వేచ్ఛ! నిర్భయత్వము! ద్వైతము పోయినది. అద్వైతము యేకత్వము సిద్ధించినది. ప్రపంచము, దేహము మొదలగునవి సంపూర్ణముగా నశించినవి. భ్రమ తొలంగి పోయినది. నేను శరీరమునుకాను. ఆమెయు శరీరముకాదు. నేనీప్రపంచముకు, శరీరముకు, మనస్సునకు నతీతుడను. నాస్వర్గమునాకు మరల లభించినది. పరమావధి ప్రాప్తించినది. అవస్థల కతీతుడనైతిని. నీవుభావనేమి? నీలో సర్వకాల సర్వావస్థలయందు

ఈశక్తి యంతర్హితముగా నున్నది. నీవప్పుడు వచ్చిదా దమేయుసి వేదాంతము చెప్పమన్నది. "తత్త్వమసి" అనం ము; నిర్భయత్వము, సృజనశక్తి, బ్రహ్మత్వము, ఇదియే యదార్థమైన సహజాత్మ. అప్పుడు 'ఇతడు భగవంతుని పుత్రుడు' అని పిలుతురు. భార్యాభర్తలు యదార్థమైన గాలసూత్రమునందు లీనమగుచో సర్వస్వము నందులో శ్యమైపోవును. ప్రపంచమంతయు నదృశ్యమగును. ఆత్మ నస్తమును మ్రింగివేయును. కులములు, వర్ణములు, సిద్ధాం ములు మాయమగును. బియ్యము పచనమగునపుడు మ్యముకు మృత్యువే తటస్థించుచున్నది. కాని యా మృ త్యువునందే బియ్యము పచన మగుచున్నవి. ఆత్మ వానిని వేయుచున్నది. ఆత్మయొక్క సృజనశక్తి చేతనే యిది భవమగుచున్నది. అజ్ఞాని బాహ్యమునే పాటించును. ర మురిపెములకే దాసుడగును. ఆతడాత్మను గోల్పోయి హ్య చిహ్నములను వరించును.

అడవిలో నొకచోట యొకనికొక పుస్తకము కాన్పిం ను. ఇంతలో నొక మెరుపుతీగె కాన్పించును. అతడా స్తకమే మెరుపుతీగెకు గారణమని యజ్ఞానముచే భావిం ను. ఆరెండు నొక్కసారి కాన్పించెను. గనుక దీనికది రణమని యతడనుకొనును. యదార్థ మాతనికి గోచర గుటలేదు. మానవుడు సంయోగమువలన నానందము

ననుభవించుచున్నారు. కాని యీ యానందము పురుషుని వలనగాని స్త్రీవలనగాని కలుగుటలేదు. వారిలోనున్న దివ్యత్వమే దానికి కారణమయి యుండ నతడది మానవ స్వభావమని భ్రమపడుచున్నాడు.

ఈ సత్యము నీకేమిబోధించుచున్నది? నీవు నీమనస్సు నింద్రియ భోగములనుండియు, విషయములనుండియు మరలించి మహాశక్తి, యనూనసత్త్వము, నిజాత్మయగు బ్రహ్మా నందమున నిలిపినచో నీవిక నల్పమనస్కుడవై యుండనక్క రలేదు. అది యదృశ్యమైపోవును. ఈదివ్యసూత్రమే భాస్కరుడు, చంద్రుడు, శక్తి, అనంతుడు, దేశ, కాలకార్య కారణముల కతీతము. ఇదియొక మహాసముద్రము. వస్తువు లన్నియు నందులోని కెరటములు, తరంగములు, బుడగలు వంటివి. యథార్థమైన మూలసూత్రమునకు బాహ్యరూ పములు. మీశరీరములు బుద్బుదములు; చిన్న కెరటములు. నీరే యీభేదములకు కారణము. ఒకకుర్రవాడు నదికేసి చూచుచు "ఇదిగో! ఒక యల యిటు వచ్చుచున్నది" అని చెప్పెను. ఇక్కడ నీరదివరకేయున్నది. కాని బాహ్యస్థితికి ప్రాముఖ్యత నిచ్చుచున్నాము. "నేను నీకొక కెరటమును చూపెదను." నదిని చూపెదను అని మనమనుటలేదు. అట్లే ఒక్క యఖండ బ్రహ్మమే సత్యము. 'సర్వం ఖల్విదం బ్రహ్మ' సూర్యుడు, చంద్రుడు, వస్తువులు, కెరటములు మొ

దలగునవన్నియు మన చిత్తమునను సంస్కారములు చేరు చున్నవి. 'నేను' 'నీవు' అను ననేకత్వమును గూర్చనప్పుడే కల్పించుకొనుచున్నాము. ఈ విధముగా శరీరములు కలయుచు న్నవి. కెరటములుగా నీరు తెలిసి తామెక్కువగుచున్నవి. వస్తు వులు కలుసుకొనుచుండినను నానందము కలుగుటలేదు. కెరటములు లేనప్పుడు నాపివేసినను నీరు లేక స్థిరమగుచున్నది. ఇదియే వేదాంత సారము గా నగు చున్నది. ఒక గొప్ప మునీంద్రుడు ఒక రాజునకు బోధింపవలసి వచ్చెను. ఒక యుంగరము దెచ్చి "యిదిగో బంగారము" అని చెప్పబడెను. ఆ కుర్రవాడు "బంగారమునకు నా న్యమా?" అని యడిగెను. కాదనిరి అదిగుణము గానిమా! కాదు. ఇక బంగారమునేమి? సత్యము బంగారమా? అది యును గాదు; ఆభావమును తెలుపుట చేయుటెట్లు? మరి యొక బంగారపు వస్తువు చూపబడెను. అప్పుడు భావమతనికి స్ఫురించెను.

ఒకనాడు బర్బలు తమకొక్క ... గామ దాయకముగా నుండురా లేక కళ్ళ నుపయోగించని సాధనములుగా వా రెక్కుడుగ సంతసింతురా? యని రాజును బ్రశ్నించెను. కొంతచర్చ జరిగినతరువాత రుజువు కావలసివచ్చెను. రాజు కొద్దిమంది మాత్రమే యంధులని యనుకొనెను. అతడొక గుడ్డను తలకు జుట్టి "యిది యేమి" యని యొకనిని బ్రశ్నించెను. "తలపాగ"

యని వెంటనే సమాధానమువచ్చెను. అతడు దానిని విప్పి వేసి భుజములపై వేసికొని "యిదియేమిటి" అని మరల ప్రశ్నింపగా 'అది శాలువ' యనిరి అతడు దానిని మొలకు జుట్టి యిది యేమిటని మరల ప్రశ్నింపగా గావంచయనివారు చెప్పిరి. "ఆహా! అందరును గ్రుడ్డివారే! అది యిదేమియు గాదు. అది వస్త్రము. మీ పేరుల చేతను, రూపముల చేతను వస్త్రము మరుగుపడి పోయెను" అని యాడెను.

ఆత్మసాక్షాత్కారమును గ్రహింతురుగాక! ఆకారమును చూచుటకు నీవు దానిని విరుగగొట్టనక్కరలేదు. పురుషుడు స్త్రీ అలలు, తరంగములు, వస్త్రము, బంగారము మొదలగువానినిగూర్చి యోచించునప్పుడు మనకు వాని వెనుక నున్న సత్యము జ్ఞప్తికివచ్చుటలేదు. వివాహము మతమునకు విరుద్ధము కాదు. యదార్థమైన ఆత్మ యేది? ఆనందముయొక్క యదార్థస్థితి యేది? అని మనము విచారింపవలెను. బ్రహ్మజ్ఞానాభిలాషియై యదార్థానందము, సత్యము, మూలసిద్ధాంతములు మొదలగువానినిగురించి నిరంతర ధ్యానము చేయుచుండుము. పురుషుడు, తలపాగ, శాలువ మొదలగు బాహ్యమైన పోలికను మరచిపోయి ధ్యానింపుము; సత్యమందు మగ్నమగుము; పాశములకు మూలకారణమైనదాని నడంచివేయుము.

ఓం! ఓం! 'తత్త్వమసి' 'నేను బ్రహ్మము' దీనిని మీరు రుజువు చేసికొనవచ్చును. "బ్రహ్మమే" నానిజతత్త్వమా?"

అట్లయినచో నీప్రపంచ మొక చిన్న కెరటమువంటిది. నేను నాకొరకేల పరితపించవలెను? ప్రచండమార్తాండ దీప్తిలో విద్యుద్దీపము కాన్పించునా? అది చీకటిలోనే కాంతినిచ్చుచున్నది. నీవు క్రమముగా దినకరప్రభను జేరుచో నిష యానందము దీపమువలె నిర్వీర్యమైపోవును. గర్వించుట, దూరుట యస్వాభావికములగుచున్నవి. నీవు దీని నణచివేయజాలవు. కాని నీవు దీనిని దాటి పైకిపోవుటే నీవిధి. సోదరా! నీవీ సాధనము నుపయోగించుకొని యుత్తీర్ణుడవు గావలెను

ఈప్రపంచ మొక యద్భుతము. ఇక నెట్టి యద్భుతములు నవసరములేదు. పాపములకెల్ల మూలకారణమైన దానినుండియే నీవు భయపడవలెను; తొలగవలెను; ఆత్మ జ్ఞానముచేతనే యిది తొలగిపోవుచున్నది. పవిత్రతను గ్రహించుము. పవిత్రుడవుకమ్ము. ఇంతకన్న వేరొక మతము తమకు బోధించుట అసహజము. "నీవు నావద్దకు రావచ్చును; రాకపోవచ్చును అయినను నీవునాలోనే యున్నావు. నీవు సమీపములోనే యుండవచ్చును లేదా దూరములో నుండవచ్చును. నీ వెక్కడనున్నను నాలోనేయున్నావు. నాలోనే తిరుగుచున్నావు. నేనే నీవు. నాలో లీనమయి బ్రహ్మానంద సముద్రమగుము నే నెప్పుడును దాతనుకాని యన్వేషించువాడనుకాను నా స్వభావమునే పంచుకొని యానందము ననుభవింపుము."